ప్రజాశక్తి

సోమవారం 5 మే 2025   8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

గాలివాన బీభత్సం

పిడుగుపాటుకు మృతిచెందిన సుప్రదీప్

- పిడుగుపాటుకు ఒకరు మృతి
- అరటి, మామిడి పంటలకు తీవ్ర నష్టం
- తడిసిన ధాన్యం, మొక్కజొన్న
- నేలకొరిగిన భారీ వృక్షాలు
- విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఉమ్మడి కృష్ణాజిల్లాలో ఆదివారం పలుచోట్ల గాలివాన బీభత్సం సృష్టించింది. తీవ్ర ఎండలు, ఉక్కపోతతో జనం అల్లాడిపోతున్న సమయంలో వాతావరణంలో ఒక్కసారిగా మార్పు చోటుచేసుకుంది. భారీ ఈదురుగాలులు, మెరుపులతో కురిసిన వర్షానికి రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మొక్కజొన్న, అరటి, మామిడి పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. పెనమలూరు మండలం చోడవరంలో కొనుగోలుకు సిద్ధం చేసిన ధాన్యం బస్తాలను కాపాడుకునేందుకు రైతులు తీవ్రంగా శ్రమించినా ఫలితం లేకుండా పోయింది. భారీ గాలులకు పట్టాలు ఎగిరిపోవడంతో మొక్కజొన్న, ధాన్యం బస్తాలు తడిచిపోయాయి. గన్నవరంలోని గొల్లనపల్లి, చిక్కవరం, వీరపనేనిగూడెం, పురుషోత్తపట్నం, సూరంపల్లి గ్రామాల్లో మామిడి కాయలు రాలిపోయాయి. కంకిపాడులో ఈదులుగాలులకు పలు హోర్డింగ్‌లు, చెట్లు కూలిపోవడంతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. ఉయ్యూరులో భారీ వర్షానికి పలుచోట్ల రోడ్డకడ్డంగా పెద్ద వృక్షాలు నేలకూలగా, మొక్కజొన్న, అరటి పంటలకు నష్టం వాటిల్లింది. కడవకొల్లులో పశువుల చావిడి నేలకూలింది. ఘంటసాల మండలం శ్రీకాకుళం– గాజుల్లంక మధ్య పడిన పిడుగుపాటుకు మొవ్వ మండలం కోసూరు గ్రామానికి చెందిన మాతంగి సుప్రదీప్ (23) మృతిచెందాడు. నందిగామ, కంచికచర్ల ప్రాంతాల్లో కల్లాల్లో ఆరబోసిన ధాన్యం, మిర్చి తడవకుండా రైతులు హడావుడిగా పట్టాలు కప్పారు. మైలవరం మండలం చంద్రగూడెం, పుల్లూరు తదితర ప్రాంతాల్లో ఆరబోసిన ధాన్యం రాశులు తడిచాయి. కోతకొచ్చిన మామిడికాయలు నేలరాలాయి. ఇబ్రహీంపట్నం జూపూడి నుండి కోటికలపూడి గ్రామాల మధ్యలో ఆరబెట్టిన మొక్కజొన్న తడిసింది. కూరగాయ తోటలు, అరటి తోటలు దెబ్బతిన్నాయి. విజయవాడ నగరంలో జనజీవనం స్తంభించింది. నగరంలో 14.78 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. భారీ వర్షాలకు ముందస్తు జాగ్రత్తగా ఇంద్రకీలాద్రిపై రాకపోకలు నిలిపివేశారు.

... వార్తలు లోపలి పేజీల్లో

ముగిసిన నీట్

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్, కలెక్టరేట్ (కృష్ణా)

కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల్లో ఆదివారం నిర్వహించిన నీట్ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఎన్‌టిఆర్ జిల్లాలో 28 కేంద్రాల్లో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్ష జరగ్గా 13,625 మంది అభ్యర్థులకు 13,455 మంది (98.75 శాతం) హాజరైనట్లు కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ తెలిపారు. విజయవాడలోని పీఎస్‌సీఎంఆర్ ఇంజనీరింగ్ కళాశాల పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి అభ్యర్థుల బయోమెట్రిక్ ధ్రువీకరణ ప్రక్రియను పరిశీలించారు. అదే విధంగా పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల, వీపీ సిద్ధార్థ పబ్లిక్ స్కూల్ పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్ష రాసేందుకు చేసిన ఏర్పాట్లు, సీటింగ్ అరేంజ్‌మెంట్ సరిగా ఉందా? లేదా? తదితర విషయాలను పరిశీలించారు. అనంతరం కలెక్టరు కార్యాలయంలో మాట్లాడుతూ బయోమెట్రిక్ హాజరు, కంట్రోల్ రూమ్ విధులు, సీటింగ్ అరేంజ్‌మెంట్, వీడియోగ్రఫీ, సీల్డ్ కవర్స్, నివేదికలు, కాన్ఫిడెన్షియల్ మెటీరియల్ నిర్వహణ తదితరాలపై నిర్వహణ అధికారులు, సిబ్బందికి శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ప్రతిష్టాత్మక పరీక్షను లోటుపాట్లకు తావు లేకుండా నిర్వహించేందుకు (మిగతా 2లో)

పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న కృష్ణాజిల్లా ఎస్‌పి

ప్రశాంతంగా గ్రూప్-1 మెయిన్స్

- 1,801 మంది అభ్యర్థులకు 1,153 మంది హాజరు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: ఏపీపీఎస్సీ గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు శనివారం ప్రారంభం కాగా ఆదివారం రెండో రోజు ఇంగ్లీష్ పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని ఎన్‌టిఆర్ జిల్లా డాక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. ఎన్‌టిఆర్ జిల్లాలో మొత్తం 1,801 మంది అభ్యర్థులకు 1,153 మంది (64.02 శాతం) హాజరైనట్లు పేర్కొన్నారు. ఈ నెల 3వ తేదీ నుంచి 9వ తేదీ వరకు గ్రూప్–1 మెయిన్స్ పరీక్షలు జరగనున్నాయి. రాత పరీక్ష (ట్యాబ్ ఆధారిత, డిస్క్రిప్టివ్) ఉదయం పది నుంచి ఒంటి గంట వరకు జరుగుతుంది. విజయవాడలో ఆరు కేంద్రాల్లో ఈ పరీక్షలు జరుగుతున్నాయి. కలెక్టర్ లక్ష్మీశ ఆదివారం కలెక్టరేట్‌లో మాట్లాడుతూ అన్ని పరీక్ష కేంద్రాల్లో అభ్యర్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్ష రాసేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బందులూ లేదని తెలిపారు. ఉదయం ఈదురుగాలులతో కూడిన వర్షం పడినా యుద్ధప్రాతిపదికన స్పందించి ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చేశామన్నారు. తాగునీరు, మరుగుదొడ్లు, మెడికల్ క్యాంప్ తదితర ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పరీక్ష నిర్వహణలో అప్రమత్తంగా వ్యవహరించాలని లైజనింగ్ అధికారులు, అసిస్టెంట్ లైజనింగ్ అధికారులు, సూపర్‌వైజర్లు తదితరులను ఆదేశించినట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

చౌడు భూములను తట్టుకునేలా వరి వంగడాలు

మచిలీపట్నం వ్యవసాయ పరిశోధనా స్థానం సీనియర్ సైంటిస్టు డాక్టర్ కె.నాగేంద్రరావు

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

మారుతున్న వాతావరణ పరిస్థితులు, పెరుగుతున్న ఆక్వా సాగుతో చౌడు భూముల విస్తీర్ణం రాష్ట్రంలో పెరిగిపోతోందని, ఆ భూముల్లో చౌడును తట్టుకుని అత్యధిక దిగుబడులు ఇచ్చే వరి వంగడాలపై పరిశోధనలు నిర్వహిస్తున్నామని ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం మచిలీపట్నం వ్యవసాయ పరిశోధనా స్థానం సీనియర్ సైంటిస్టు డాక్టర్ కె.నాగేంద్రరావు తెలిపారు. ఈ పరిశోధనా క్షేత్రంలో గతంలో రూపొందించిన పలు విత్తన రకాలు హరిత విప్లవానికి దోహదపడ్డాయని గుర్తు చేశారు. తాజాగా మరిన్ని నూతన వరి విత్తనాలను రైతులకు అందుబాటులోకి తీసుకు వస్తున్నామని చెప్పారు. ప్రతి ఏటా నాణ్యమైన

ఫౌండేషన్ సీడ్‌ను రైతులకు అందించేందుకు 50 ఎకరాల భూములను పరిశోధనా స్థానానికి కేటాయించాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరామన్నారు. అంతర్జాతీయంగా పలు దేశాల్లో రూపొందించిన చౌడును తట్టుకునే వరి వంగడాలపై ఫిలిఫ్పీన్స్ దేశ సహకారంతో పైలెట్ ప్రాజెక్టుగా మచిలీపట్నంలో నిర్వహిస్తున్న పరిశోధనలను నాగేంద్రరావు 'ప్రజాశక్తి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో వివరించారు.

ప్రశ్న: ఫిలిప్పీన్స్ సహకారంతో ఎటువంటి విత్తన పరిశోధనలు జరుగుతున్నాయి?

జవాబు: చౌడు భూములను తట్టుకుని అధిక దిగుబడులు ఇచ్చే వరి వంగడాలపై ఫిలిప్పీన్స్ సహకారంతో పరిశోధనలు జరుగుతున్నాయి. ఈ ప్రాజెక్టు కాలపరిమితి మూడు సంవత్సరాలు. ఒక సంవత్సరం పూర్తయింది. మరో రెండు సంవత్సరాలు పరిశోధనలు సాగుతాయి. ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల్లో అభివృద్ధి చేసిన (మిగతా 2లో)

కూలిన చెట్లు... ట్రాఫిక్‌కు అంతరాయం

మొదటిపేజీ తరువాయి

చౌడు భూములను తట్టుకునేలా వరి వంగడాలు

చౌడును తట్టుకునే 160 రకాల విత్తనాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నాం. వీటిల్లో మంచి విత్తనాలను గుర్తించి తొలుత చిన్న కమతాల్లో సాగు చేయడానికి రైతులకు అందిస్తాం.

ప్రశ్న: రాష్ట్రంలో చౌడు భూములు ఎందుకు విస్తరిస్తున్నాయి?

జవాబు: 2010లో రాష్ట్రంలో 2.74 లక్షల హెక్టార్లు చౌడు భూములను గుర్తిస్తే 2018 నాటికి 3.99 లక్షల హెక్టార్లకు విస్తరించాయి. మారుతున్న వాతావరణ పరిస్థితులు, తీర ప్రాంతంలో సుదీర్ఘకాలం నీటిలో ముంపుకు గురైన భూములు, చేపలు, రొయ్యల చెరువుల పక్కన సాగు చేస్తున్న వరి పొలాలు, మెట్ట ప్రాంతంలో బోర్ల కింద భూగర్భ జలాలతో సాగవుతున్న వ్యవసాయ భూములు చౌడు బారుతున్నాయి. ఈ భూముల్లో సాధారణ వరి రకాలు సాగు చేస్తే మొక్కదశలో, పూతదశలో తట్టుకోవు. మొక్కలు చనిపోవడం, దిగుబడులు తగ్గిపోవడం కారణంగా రైతులు నష్టపోతున్నారు. రాష్ట్రంలో చౌడు భూములను తట్టుకునే వరివంగడాలను రూపొందించడానికి మచిలీపట్నంలోని వ్యవసాయ పరిశోధనా క్షేత్రంలో మాత్రమే పరిశోధనలు జరుగుతున్నాయి. ఇప్పటికే ఇక్కడ చౌడును తట్టుకునే పలు రకాల వరి విత్తనాలను రూపొందించడం జరిగింది.

ప్రశ్న: మచిలీపట్నం పరిశోధనా స్థానంలో ఏఏ రకాలు వరి విత్తనాలు రూపొందించారు?

జవాబు: ఇక్కడ 1955లో పరిశోధనా క్షేత్రం ఏర్పాటయిన తర్వాత తొలిదశలో చౌడు భూముల్లో సాగు చేయడానికి రూపొందించిన ఎంసిఎం 1, 2 ప్రాచుర్యం పొందాయి. తర్వాత మరికొన్ని రకాల వరి విత్తనాలు రైతులకు అందించాం. రైతులకు మంచి దిగుబడులు ఇచ్చాయి. సార్వాలో చౌడును తట్టుకునే రకాలు ఎంసిఎం 100 (పాండురంగ) హెక్టారుకు 6 టన్నులు, ఎంసిఎం 103 హెక్టారుకు 6.5 టన్నులు, ఎంసిఎం 125 హెక్టారుకు 6 టన్నులు దిగుబడులు ఇస్తున్నాయి. ఎంసిఎం 100 86 క్వింటాళ్లు, ఎంసిఎం 103 65 క్వింటాళ్లు, ఎంసిఎం 125 35 క్వింటాళ్లు ఫౌండేషన్ సీడ్ విత్తనాలు రైతులకు ఇవ్వడానికి పరిశోధనా స్థానంలో అందుబాటులో ఉన్నాయి.

ప్రశ్న: చౌడు భూముల్లో వరి సాగు యాజమాన్యం ఎలా ఉండాలి?

జవాబు: ఈ భూముల్లో చౌడును తట్టుకునే రకాలు సాగు చేయడంతో పాటు, సాగులో సరైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే మామాలు భూముల్లో లాగే మంచి దిగుబడులు సాధించవచ్చు. వెద పద్ధతిలో వరి సాగుకు అనుకూలం కాదు. చౌడు భూములను దమ్ము చేసి కాలువల ద్వారా మంచి నీటిని రెండు రోజులు నిలబెట్టి బయటకు రెండు మూడు సార్లు తీసి వేయాలి. నారు ఊడ్చిన తర్వాత తరుచుగా మంచినీరు పెట్టి బయటకు తీయాలి. వేసవిలో భూ సార పరీక్షలు చేసుకోవాలి. సాధారణ భూములకు సిఫార్సు చేసిన ఎరువుల కంటే చౌడు భూముల్లో 25 శాతం అదనంగా వేసుకోవాలి. పొటాష్ ఎరువు మొదటి, చివరి దఫా వేసుకోవాలి. సూక్షదాతు లోపాలను నివారించుకోవాలి.

ముగిసిన నీట్

పూర్తిస్థాయిలో అవగాహన కల్పించామన్నారు. సిటీ కోఆర్డినేటర్, సెంటర్ సూపరింటెండెంట్, డిప్యూటీ సెంటర్ సూపరింటెండెంట్, అబ్జర్వర్లు, ఇన్విజిలేటర్లు ప్రతిఒక్కరూ సమన్వయంతో పనిచేసి పరీక్షను విజయవంతంగా నిర్వహించారని చెప్పారు.

కృష్ణాజిల్లా వ్యాప్తంగా మూడు కేంద్రాల్లో పరీక్ష నిర్వహించారు. పరీక్షల నిర్వహణకు నోడల్ అధికారులుగా మచిలీపట్నం, గుడివాడ ఆర్‌డిఒలు వ్యవహరించారు. మచిలీపట్నం పరిధిలో ఏర్పాటు చేసిన రెండు పరీక్ష కేంద్రాలు కేంద్రీయ విశ్వవిద్యాలయం, కృష్ణ యూనివర్సిటీలను జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు పరిశీలించారు. మొత్తం 1096 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 1073 మంది హాజరయ్యారు. మచిలీపట్నంలోని పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయంలో 240కి 234, కష్ణా యూనివర్శిటీలో 376కి 361మంది, గన్నవరంలోని విఎస్ఎస్‌టి జాన్స్ హెచ్ఎస్ఎస్‌లో 480కి 478 మంది హాజరయ్యారు. పరీక్ష ముగిసిన తరువాత పత్రాలను పటిష్ట భద్రతా నడుమ స్ట్రాంగ్‌రూమ్‌లకు తరలించినట్లు ఎస్‌పి తెలిపారు.

కలెక్టర్ చొరవతో నీట్ అభ్యర్థులకు తొలగిన ఇబ్బందులు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

ప్రతిరోజు ఎండ వేడిమితో ఉక్కిరిబిక్కిరయ్యే నగరవాసులు ఆదివారం ఉదయం ఒక ఆహ్లాద వాతావరణాన్ని అనుభవించారు. ఈ ఆనందం ఎంతోసేపు నిలవలేదు. క్షణాల్లో చిమ్మచీకట్లు కమ్ముకున్నాయి. ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. చల్లనిగాలులు ఉన్నట్టుండి ఈదురుగాలులుగా మారాయి. ఈ గాలుల దెబ్బకు పెద్ద వృక్షాలు నేలకూలాయి. వాణిజ్య ప్రచారం కోసం రోడ్ల పక్కన ఏర్పాటు చేసిన హోర్డింగులు రోడ్లపై కుప్పకూలాయి. ఇవన్నీ ఆదివారం లక్షలాది మంది నీట్ అభ్యర్థులు పరీక్షకు హాజరుకావాల్సిన సమయంలో జరగడంతో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ నీట్ అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు చేరేందుకు రవాణా సౌకర్యాలలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా వాయు వేగంతో స్పందించారు. పాలీ క్లినిక్ రోడ్డు, నిర్మలా కాన్వెంట్ జంక్షన్, హనుమాన్ పేట తదితర ప్రాంతాలకు ఈదురుగాలులు ప్రారంభమైన వెంటనే ఎన్డీఆర్ఎఫ్, కార్పొరేషన్ సిబ్బందిని వెంట తీసుకుని క్షేత్రస్థాయి పర్యటనకు బయలుదేరారు. ఎక్కడెక్కడ చెట్లు కూలాయో, హోర్డింగులు విరిగిపడ్డాయో క్షణాల్లో సమాచారం సేకరించారు. నీరు నిలిచిపోయే అవకాశం ఉన్న లోతట్టు ప్రాంతాలలో మోటార్లతో నీటిని వెంటనే తోడించారు.

డివి మ్యానర్ రోడ్డులో చెట్లు తొలగింపు పనులను పర్యవేక్షిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ

నగరంలో నీట్ పరీక్ష కేంద్రాలకు వెళ్లే ప్రతి మార్గాన్ని రవాణా వాహనాలకు ఇబ్బంది లేకుండా తక్షణం చక్కదిద్దారు. ఒక్క నిమిషం ఆలస్యమైనా నీటి అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోనికి అనుమతించరు అనే విషయం దృష్టిలో పెట్టుకొని ప్రతి విద్యార్థి నిర్ణీత వ్యవధిలో పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా పరిస్థితులు చక్కదిద్దారు. జిల్లా యంత్రాంగం మొత్తాన్ని అప్పటికప్పుడు సమన్వయం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మీడియాతో మాట్లాడుతూ ఆదివారం ఉదయం అరగంటలో 147 మిల్లీ మీటర్ల వర్షం కురిసిందని, లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలిచిందని తెలిపారు. ఈదురు గాలులు ఉరుములు మెరుపులతో కూడిన వర్షం పడే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం ప్రకటించిన నేపథ్యంలో జిల్లా యంత్రాగాన్ని అప్రమత్తం చేశామన్నారు. ప్రజలు తగు జాగ్రత్తలతో అప్రమత్తంగా ఉండాలని, ఈదురు గాలులకు చెట్లు కూలిపోయే అవకాశం ఉందని చెట్ల కింద వాహనాలు నిలపకుండా భద్రమైన ప్రదేశాల్లో పార్కింగ్ చేసుకోవాలన్నారు. ఎవరికి ఎటువంటి ఇబ్బంది వచ్చినా కంట్రోల్ రూమ్ నెంబరు 9154970454కు ఫోన్ చేసి సహాయం పొందవచ్చని తెలిపారు. ముఖ్యంగా రానున్న రెండు రోజుల్లో ఇటువంటి గాలివాన వాతావరణం ఉంటుందన్నారు. వృద్ధులు, చిన్నారులు చాలా జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎంపి గోకరాజు గంగరాజు

ఆక్వా డెవిల్స్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో

చిన్నపిల్లలకు ఈతలో శిక్షణ

ప్రజాశక్తి- తాడేపల్లి

ఆక్వా డెవిల్స్ వెల్ఫేర్అసోసియేషన్ ఆధ్వర్యములో చిన్న పిల్లల ఈత శిక్షణా శిబిరం లైలా గంగరాజు నగర్, అమరావతి కరకట్ట రోడ్డులో గల శ్రీ గోకరాజు గంగరాజు గెస్ట్ హౌస్ స్విమ్మింగ్ పూల్‌లో ఆదివారం అసోసియేషన్ లైఫ్ చైర్మన్, మాజీ పార్లమెంట్ సభ్యులు గోకరాజు గంగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆక్వా డెవిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గత 17 సంవత్సరాలుగా పిల్లలకు పిల్లలకు ఈతలో శిక్షణ ఇస్తున్నామన్నారు. స్విమ్మింగ్ పూల్‌లో దాదాపు 200 మంది పిల్లలకు ఈత నేర్చుకునేందుకు రావడం ఆనందంగా ఉందన్నారు. చిన్న వయసు నుండే ఈత నేర్చుకున్నాట్లయితే జీవితము ఎంతో ఆత్మ విశ్వాసముతో ముందుకు సాగుతారని వివరించారు. ఈత నేర్చుకోవటము వలన నదిలో స్నానములు చేసేటప్పుడు ఎటువంటి ప్రమాదములకు గురి కాకుండా తమని తాము రక్షించు కోవచ్చని తెలిపారు. ప్రమాదవశాత్తు నదిలో మునిగిపోయేవాళ్లని కూడా కాపాడవచ్చని చెప్పారు. ఆక్వా డెవిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అంటే కేవలము హెల్త్ క్లబ్ అని ఇక్కడ ఈతతో పాటు , బీచ్ వాలీబాల్ , షటిల్ బ్యాడ్మింటన్ , వాకింగ్ , సైక్లింగ్ మరియు ఓపెన్ జిమ్ వగైరా ఎక్సర్సైజ్ ద్వారా తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు అని సూచించారు. అధ్యక్షులు లింగిపిల్లి రామకృష్ణ మాట్లాడుతూ ఇప్పటివరకు సుమారు 5000 వేల మంది పిల్లలకు అసోసియేషన్ ద్వారా ఈత నేర్పించామని , పిల్లలకు ప్రతి రోజు శిక్షణ అనంతరము బూస్ట్ పాలు, గుడ్లు , బిస్కట్లు అందజేస్తామన్నారు. పేరెంట్స్ కొరకు యోగ మాస్టర్ ని పెట్టి వారి ఆరోగ్యము కోసము యోగా నేర్పిస్తామని వివరించారు. కార్యక్రమము లో అధ్యక్షులు లింగిపిల్లి రామకష్ణ, కార్యదర్శి వై.వి.రమేష్ కుమార్, కోశాధికారి కె.వి.రామయ్య, కన్వీనర్ చెల్లారి జోజిబాబు, ఉపాధ్యక్షులు గోపాళం సాంబశివరావు, సహాయకార్యదర్శిలు అమ్మిరెడ్డి రామిరెడ్డి , గుండు జనార్దనరావు, కె.యస్.రామచంద్రరావు , వై సుబ్బారావు, ఎమ్.నరసరాజు, వెంకటరెడ్డి, వి.రాము పాల్గొన్నారు.

రాజధానిలో వర్షం.. పనులకు ఆటంకం

ప్రజాశక్తి - తుళ్లూరు: రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరు పరిసర గ్రామాల్లో ఆదివారం ఉదయం వర్షం కురిసింది. ఉరుములు, మెరుపులతో 40 నిమిషాల పాటు వర్షం కురవడంతో రాజధాని నిర్మాణ పనులకు ఆటంకం ఏర్పడింది. శాఖమూరు దగ్గర రిజర్వాయర్ నిర్మాణంలో భాగంగా జెసిబి లతో చేస్తున్న మట్టి తవ్వకం పనులు నిలిచిపోయాయి. కొండవీటి వాగు ఆధునీకరణ కోసం వెలగపూడి వద్ద మట్టి తీత పనులకు సైతం ఆటంకం ఏర్పడింది. దీంతో జెసిబి, ప్రొక్లయినర్ లను తాత్కాలికంగా నిలిపివేశారు. వర్షం కారణంగా రాజధాని నిర్మాణంలో భాగంగా నిర్మించిన కొన్ని రోడ్ల పైకి నీరు చేరింది.విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. మధ్యాహ్నం 2 గంటలకు విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు.

రైతులు ఉరుకులు పరుగులు..

అకాల వర్షం రైతులను ఉరుకులు, పరుగులు పెట్టించింది. మండలంలో 21 గ్రామాలుండగా (రెండు శివారు గ్రామాలలో కలిపి) కేవలం మూడు గ్రామాల్లోనే పంటల సాగు ప్రక్రియ కొనసాగుతోంది. పెదపరిమి, వడ్డమాను, హరిశ్చంద్ర పురం గ్రామాల్లో సుమారు 10 వేల ఎకరాలలో మిర్చి, పత్తి, మొక్కజొన్న తదితర పంటలు సాగవు తున్నాయి. లాండ్ పూలింగ్‌కు భూములు ఇవ్వని రైతులు మొక్కజొన్న, మినుము లాంటి పంటలు పండిస్తు న్నారు. వర్షం కురవడంతో రైతులు పంటల సంరక్ష ణకు చర్యలు తీసుకు న్నారు. రాయపూడి, లింగాయపాలెం సీడ్ యాక్సెస్ రోడ్డుపై ఆరబెట్టిన మొక్కజొన్న పై టార్పాలిన్ పట్టాలు కప్పారు.

భూమి కౌలు టెండరు (కం) బహిరంగ వేలం ప్రకటన

కృష్ణా జిల్లా, తోట్లవల్లూరు మండలం, రొయ్యూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీ సకలేశ్వరస్వామి దేవస్థానమునకు చెందిన వ్యవసాయ భూములను 3 సంవత్సరముల కాలపరిమితికి కౌలుకి ఇచ్చుటకు ది. 6/5/2025న దేవదాయ ధర్మదాయ శాఖ అధికారుల సమక్షంలో ఉ. 9.00గంటలకు కౌలుహక్కు టెండర్ (కం) బహిరంగ వేలంపాట నిర్వహించబడును. కావునా ఆసక్తిగల వారు వివరములకు దేవస్థానము వద్ద సంప్రదించవలసినదిగా తెలియజేయడమైనది.

ఇట్లు
కె.సుపద్మా దేవి, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

భూమి కౌలు టెండరు (కం) బహిరంగ వేలం ప్రకటన

కృష్ణా జిల్లా, తోట్లవల్లూరు మండలం, రొయ్యూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానమునకు చెందిన వ్యవసాయ భూములను 3 సంవత్సరముల కాలపరిమితికి కౌలుకి ఇచ్చుటకు ది. 6/5/2025న దేవదాయ ధర్మదాయ శాఖ అధికారుల సమక్షంలో ఉ.10.00గంటలకు కౌలు హక్కు టెండరు (కం) బహిరంగ వేలం పాట నిర్వహించ బడును. కావున ఆసక్తిగల వారు వివరములకు దేవస్థానము వద్ద సంప్రదించవలసినదిగా తెలియజేయడమైనది.

ఇట్లు
కె.సుపద్మా దేవి, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

నేడు కలెక్టరేట్‌లో 'మీకోసం'

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : కలెక్టరేట్ సమావేశ హాలులో సోమవారం ఉదయం 10:30 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక -మీకోసం (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తామని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజలకు పాలనను మరింత చేరువ చేయడానికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మండల, మున్సిపల్ స్థాయిలకు ప్రభుత్వం వికేంద్రీకరించినట్లు ఆయన తెలిపారు .ఇందులో భాగంగానే జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా సమస్యల పరిష్కార వేదిక- మీకోసం కార్యక్రమం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాల యాలలో అందజేయవచ్చన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం కాల్ సెంటర్ నంబర్ 1100కు ప్రజలు ఎవరైనా సరే కాల్ చేసి అర్జీ నమోదు చేసుకో వడంతోపాటు వారి అర్జీ స్థితిని తెలుసుకోవచ్చన్నారు.

ఎడ్లలంక, ఎదురుమొండి గ్రామాల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-అవనిగడ్డ : కృష్ణా నదికి వచ్చే వరదల కారణంగా తరచూ కోతకు గురై కృష్ణానది గర్భంలో కలిసిపోతున్న అవనిగడ్డ మండల పరిధిలోని ఎడ్లలంక, నాగాయలంక మండల పరిధిలోని ఎదురు మొండి దివి గ్రామాల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ సంప్రదాయ మత్స్యకారుల సేవా సమితి ప్రధాన కార్యదర్శి లకనం నాగాంజనేయులు డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన అవనిగడ్డలో విలేకరులతో మాట్లాడుతూ ఎప్పటినుంచో ఈ గ్రామాలు వరద కోతకు గురవుతూ వ్యవసాయ యోగ్యమైన భూములు నివాస గృహాలు కృష్ణా నది గర్భంలో కలిసి పోతున్నా పాలక పక్షాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహ రిస్తున్నాయన్నారు. కృష్ణా నదికి మరలా వరదలు వచ్చే లోపు ఈ గ్రామాల పరిరక్షణకు తక్షణం జియో ట్యూబ్ వాల్స్ నిర్మించి పటిష్ట పరచాలని లకనం ప్రభుత్వాన్ని కోరారు.

చర్చి నిర్మాణానికి సాయం

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : మండలంలోని యాకమూరు గ్రామంలో నూతనంగా "బెతెస్త ప్రార్ధనా మందిరం" నిర్మాణానికి దాత, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు తమ్మన వేణుగోపాలరావు రూ. 6 వేలు చర్చి నిర్మాణ కమిటీ సభ్యులకు ఆదివారం అందించారు. ఈ చర్చి పూర్తిస్థాయిలో నిర్మించాలంటే కనీసంగా ఒక లక్ష రూపాయలు ఖర్చు మిగిలి ఉందని, దాతలు సహకరించి ఆమొత్తాన్ని కూడా ఇప్పించాలని నూతన చర్చి నిర్మాణ కమిటీ సభ్యులు కోరారు. చర్చి నిర్మాణ పనులకు సహకరించిన దాత వేణు మాస్టారుకు చర్చి కమిటీ సభ్యులు కతజ్ఞతలు తెలియజేశారు.

ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని ప్రచారం

ప్రజాశక్తి-ఘంటసాల : ప్రభుత్వ పాఠశాలలలోనే పిల్లలను చేర్పించాలని కోరుతూ జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కైతే పల్లి దాస్ ఆదివారం ఉదయం ఎంపీపీ స్కూల్ నారాయణ రావు నగర్ చల్లపల్లిలోని పురవిధులలో బండి మీద తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందిస్తున్నారని పిల్లలను ప్రభుత్వ పాఠశాల చేర్పించాలని తల్లిదండ్రులకు తెలియజేస్తూ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు ఉన్న వ్యత్యాసాలను కరపత్రం ద్వారా, ఫ్లెక్సీలను బండికి కట్టుకుని ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువు విద్యార్థులకు ఉచిత పుస్తకాలు ఉచిత భోజనం బూట్లు సాక్స్ బ్యాగ్ ,విశాలమైన తరగతి గదులు, ఆటస్థలం, క్వాలిఫైడ్ టీచర్స్, నాణ్యమైన విద్య అందిస్తారన్నారు. ఇప్పటికే 90 మంది ఉన్న, ఇంకా 30 మందిని ప్రైవేట్ పాఠశాల చదివే పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని వారి ఇళ్లకు వెళ్లి వారికి ప్రభుత్వ పథకాలు తెలియ జేయడం ద్వారా ఇప్పటికీ 12 మంది పిల్లలను ప్రభుత్వ పాఠశాల లో చేర్పించామన్నారు. మీ పిల్లలకు ఇంగ్లీష్ మీడియం లో బోధన, మీ బిడ్డల భవిషత్ కు మా భరోసా అని హామీ ఇవ్వడం వలన మంచి స్పందన లభిస్తుందన్నారు.

నజీర్ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : ఆంధ్రప్రదేశ్ సర్వే, ల్యాండ్ రికార్డ్స్‌లో 34 సంవత్సరాలు ఉద్యోగ బాధ్యత నిర్వహించి పదవి విరమణ చేసిన ఏ.నజీర్ అహ్మద్ కు ఆదివారం కృష్ణాజిల్లా కలెక్టర్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్లో వివిధ సంఘాల నాయకులు ఆధ్వ ర్యంలో ఘనంగా వీడ్కోలు సభ నిర్వహించారు. కృష్ణాజిల్లా, ఇతర ప్రాంతాలలో కొన్ని వేల మందికి పెన్షన్ అకౌంట్స్ సెటిల్ చేయడంలో నజీరు సేవలు మర్చిపోలేరని విశ్రాంతి జిల్లా సర్వే అదనపు డైరెక్టర్ చలపతిరావు అన్నారు. 34 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణంలో పదవికే వన్నె ప్రభుత్వ ఉద్యోగి నజీర్ అహ్మద్ అని మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ అన్నారు. ప్రభుత్వ వైద్యులు డాక్టర్ టి. వినయ్ కుమార్ మాట్లాడుతూ 34 సంవత్సరాలు ప్రభుత్వ సరిచేసిన నజీర్ వంటి ఉద్యోగులకు ప్రమోషన్ రాకపోవడం బాధాకరమని ప్రభుత్వ విధి విధానాలు మారాలని అన్నారు. ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు విడియాల చక్రవర్తి, కృష్ణాజిల్లా రెవెన్యూ ఉద్యోగుల మాజీ అధ్యక్షులు రామస్వామి, ప్రభుత్వ ఉద్యోగుల సంఘ జిల్లా అధ్యక్షులు రాము కార్యదర్శి ప్రసాద్ తదితరులు ప్రసంగించారు. అనంతరం నజీర్ దంపతులను ఘనంగా సన్మానించారు.

పిల్లలు పుస్తకాలు చదవాలి

ప్రజాశక్తి-గన్నవరం : పిల్లలు పుస్తకాలను చదవడం అలవాటు చేసుకుంటే చదువులో రాణించడానికి వీలుంటుందని రిటైర్డ్ ఉద్యోగి చిమటా రామారావు అన్నారు. ఆదివారం గన్నవరం గ్రేడ్ వన్ గ్రంథాలయంలో పిల్లలకు పుస్తకాలు చదవడం ఎలా' అనే అంశంపై ఆయన అవగాహన కల్పించారు. చిన్నతనం నుంచి పుస్తకాల ఎడల ప్రేమ పెంచుకోవాలన్నారు. చదవడం జీవితంలో ఒక మంచి అలవాటుగా మారాలన్నారు. గ్రంథాలయములో పుస్తకాలు చదువుకొని జీవితంలో ఉన్నత స్థాయికి వెళ్ళిన వారు ఎందరో ఉన్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అభివద్ధి కమిటీ చైర్మన్ సీతారామారావు, గ్రంథాలయ అధికారి పాల్గొన్నారు. ప్రజాశక్తి-మొవ్వ : మొవ్వ మండలంలోని చిన ముత్తేవి గ్రామంలో రావూరి అజయ్ భవన్‌లో నిర్వహిస్తున్న వేసవి శిక్షణా శిబిరంలో బాలబాలికలకు జానపదం, మ్యాజిక్, డ్యాన్స్, పాటలు, కథలు, క్యారమ్స్, క్రిస్టల్, డ్రాయింగ్, చెస్, కోలాటం, ఫ్లెవిత్ డిజిట్స్, జనరల్ నాలెడ్జ్ వంటి వాటిపై అవగాహన కల్పించారు. బాలల సంఘం జిల్లా కన్వీనర్ కీర్తి పాల్గొన్నారు.

డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధికి చర్యలు : ఎంఎల్ఎ

శానిటేషన్ పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడలో డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తెలిపారు. ఆదివారం పట్టణంలోని గుడ్ మెన్‌పేట, కోతిబొమ్మ సెంటర్, బస్టాండ్ రోడ్డు, సత్యనారా యణపురం, అరవపేట, స్టేటరు పేట తదితర ప్రాంతాల్లో మున్సిపల్ కమిషనర్ సింహాద్రి మనోహర్‌తో కలిసి ఎమ్మెల్యే రాము పర్యటించారు. ఆయా ప్రాంతాల్లో ఉదయం కురిసిన వర్షానికి రోడ్లపై వర్షపు నీరు నిలిచి ఉండటాన్ని గుర్తించిన ఎమ్మెల్యే రాము రోడ్లపై నిలిచిన నీటిని బయటకు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు పలు సూచనలు చేశారు. కొద్దిపాటి వర్షానికే పరిస్థితి ఈ విధంగా ఉంటే రాబోవు వర్షాకాలంలో సమస్య పెద్దదిగా మారేలోపు డ్రైనేజీల అభివద్ధికి అంచనాలు రూపొందించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో దశాబ్దాలుగా ప్రజా సమస్యలపై దష్టి పెట్టకపోవడంతో పట్టణ వ్యాప్తంగా సమస్యలు తిష్ట వేసుకుని ఉన్నాయన్నారు. ఇప్పటికే అనేక ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీలను అభివద్ధి చేశామన్నారు. పట్టణంలోని సమస్యలు లెక్కలేనన్ని ఉండడంతో ఏదో ఒక ప్రాంతంలో ఇబ్బంది ఎదురవుతుందన్నారు. ప్రజా సమస్యల తీవ్రతను దష్టిలో ఉంచుకొని ప్రాధాన్యత ఉన్న సమస్యలను ముందుగా పరిష్కరిస్తున్నామన్నారు. రాబోవు నాలుగేళ్లలో పట్టణంలో త్రాగునీరు, రోడ్లు, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించే దిశగా అన్ని విధాలుగా కషి చేస్తామన్నారు. ఈ పర్యటనలో అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరావు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని గుడ్లవల్లేరు ఎస్సై ఎన్.వివి సత్యనారాయణ అన్నారు. మండల కేంద్రమైన గుడ్లవల్లేరు ప్రధాన సెంటర్లో వాహనాల తనిఖీలను ఆది వారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్, ఆర్ సి, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్, పొల్యూషన్ తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలకు వ్యతిరేకంగా ప్రయాణిస్తున్న మినీ వ్యాన్ పై మహిళలు ప్రయాణం చేస్తున్న వాహనాలను ఆపి వారిపై చలానా లను విధించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వి బాల వెంకటేశ్వరరావు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కరెంట్ షాక్‌తో గేదె మృతి

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం బుద్దవరం గ్రామంలో కోపరేటివ్ బ్యాంకు ఎదురుగా ఉన్న ట్రాన్స్ఫార్మర్ వద్ద కరెంట్ వైర్లు తగిలి నక్కా రాజారావు అనే రైతుకు చెందిన గేదె మృతి చెందిన సంఘటన ఆదివారం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న విద్యుత్ శాఖ అధికారులు సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. లక్ష రూపాయల విలువైన గేద చనిపోయినట్లు రైతు చెప్పారు. సంఘటన పై గన్నవరం పోలీస్ స్టేషన్లో బాధిత రైతు ఫిర్యాదు చేశారు.

పాడైన ప్లాంట్

గన్నవరం దళితవాడలో తాగునీటి ఎద్దడి

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం దళితవాడలోని అంబేద్కర్ భవనం ఆవరణలో గ్రామ పంచాయితీ పరిధిలో ఉన్న మినరల్ వాటర్ ప్లాంట్ మరామ్మతులకు గురికావడంతో స్థానికులు తాగునీటి పెద్దడి తో ఇబ్బందిపడుతున్నారు. దళితవాడలో 300 కుటుంబాలు నివసిస్తున్నాయి. బోర్లలో ఉప్పు నీరు రావడంతో వారికోసం ఆర్వో ప్లాంట్ ను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ప్లాంటు మరమ్మతులకు గురైంది. ఉప్పునీరు తాగలేక జనాలు ఇబ్బంది పడుతున్నారు. మంచినీటి కోసం గన్నవరం పంచాయితీ ఆఫీస్ కి రావాల్సి వస్తుంది. బయట ఆరో ప్లాంట్ల వద్ద కొనుగోలు చేయాలంటే 20 లీటర్లు 20 రూపాయలు చెల్లించాల్సి వస్తుంది. పంచాయతీ ఆధ్వర్యంలో నడిచే ప్లాంట్ లో 20 లీటర్లు ఆరు రూపాయలకే ఇస్తున్నారు. ప్రజల సౌకర్యార్ధం దీనిని ఏర్పాటు చేశారు. వేసవి కాలం కావడంతో మంచినీటి అవసరం ఎక్కువగా ఉంటుంది. పంచాయతీ అధికారులు దీనిపై దష్టి సారించి ఆర్వో ప్లాంట్ మరామ్మతులు చేయించాలని స్థానికులు కోరుతున్నారు.

పాలడుగుకు పరామర్శ

ప్రజాశక్తి-ఉయ్యూరు : కేసీపీ షుగర్స్ మాజీ ఏజీఎం పాలడుగు భాస్కరరావును రాష్ట్ర గహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారధి ఆదివారం పరామర్శించారు. భాస్కరరావు మాతమూర్తి ఇటీ వల మతిచెందగా చినఓగిరాల నివాసంలో ఆయన కుటుంబ సభ్యులను పార్థసారధి పరామర్శించి సంతాపం తెలిపారు. పద్మావతి చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ముదునూరు పీఏసీఎస్ మాజీ చైర్మన్ పాలడుగు సత్యనారాయణ తదితరులు నివా ళులర్పించి భాస్కరరావుకు పరామర్శించి సంతాపం తెలిపారు.

మాట్లాడుతున్న డాక్టర్ ఫణి రాజకుమార్

వ్యాక్సినేషన్, స్క్రీనింగ్‌తో కేన్సర్‌ను ఎదుర్కోవచ్చు

డాక్టర్ ఫణి రాజకుమార్

ప్రజాశక్తి - తిరువూరు : సరైన ఆహార నియమాలు, వాక్సినేషన్, స్క్రీనింగ్ ల ద్వారా కేన్సర్‌ను ఎదుర్కోవచ్చని డాక్టర్ ఫణి రాజకుమార్ అన్నారు. జనవిజ్ఞానవేదిక (జెవివి) విజయవాడ రమేష్ ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో తిరువూరు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆదివారం కేన్సర్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆస్టర్ రమేష్ ఆసుపత్రిలో సర్జికల్ అంకాలజిస్ట్‌గా పనిచేస్తున్న డాక్టర్ ఫణి రాజకుమార్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో కేన్సర్‌కు భయపడాల్సిన అవసరం లేదని, సరైన ఆహార నియమాలను పాటించడం, రెగ్యులర్ హెల్త్ చెకప్‌లు, వాక్సినేషన్‌ల ద్వారా కేన్సర్‌ను నియంత్రించవచ్చని తెలిపారు. కేన్సర్ అంటువ్యాధి కాదని, కేన్సర్ రోగులను దూరంగా ఉంచాల్సిన అవసరం లేదని, వారికి సరైన మద్దతు ఇవ్వడం అవసరమని అన్నారు. కేన్సర్ వస్తే మరణం తప్పదనే అపోహ వద్దని, డాక్టర్ పర్యవేక్షణలో మందులు వాడుతూ జీవితకాలాన్ని పెంచుకోవచ్చని, కేన్సర్ చికిత్స కూడా తట్టుకోలేని బాధ ఉంటుందని, వయసు ఎక్కువ ఉన్నవారికే వస్తుందని చెప్పేమాటలు కేవలం అపోహేనని అన్నారు. ఈ సదస్సులో వైద్యులు రవీంద్ర, రామ కోటేశ్వరావు, సుభాష్, సత్యతేజ, మధుకీర్తి, జన విజ్ఞానవేదిక నాయకులు గంగాధర్, హరికృష్ణ, సుధాకర్, సుదర్శన్, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

పండ్ల ముక్కలు, మజ్జిగ అందజేస్తున్న రవీంద్ర

పండ్లు, మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : తోటి వారికి సాధ్యమైనంత సాయపడటమే మానవజన్మకు నిజమైన సార్ధకత అని ఫినోలెక్స్ బ్యాంకు ఎమ్‌డి జక్కంపూడి రవీంద్ర అన్నారు. ఆదివారం ఉదయం పాతబస్తీ కాలేశ్వరం మార్కెట్ సెంటర్ బొమ్మ వద్ద వుడ్ ఫర్ ఎవరీ వన్ సంస్థ ఆధ్వర్యంలో పేదలకు ఐదు రకాల పండ్లు, మజ్జిగ పంపిణీ చేశారు. సుమారు అయిదు వేల మందికి అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన రవీంద్ర మాట్లాడుతూ వుడ్ ఫర్ ఎవరీ వన్ సంస్థ ప్రతి నెల ఒక కార్యక్రమాన్ని పేదలకు సహాయపడటం గొప్ప విషయం అన్నారు. ప్రముఖ వ్యాపారవేత్త సిహెచ్.యుగంధర్ మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫుడ్ ఫర్ ఎవరీ వన్ సంస్థ ప్రతి నెల వివిధ రూపాల్లో పేదలకు సాయపడుతుందని అన్నారు. ఇలాంటి సేవా సంస్థలను అన్ని వర్గాలకు చెందిన ప్రముఖులు ముందుకొచ్చి ప్రోత్సహించాలన్నారు. సంస్థ సభ్యులు ఎస్‌కె అమీర్, వి.ప్రసాద్, కుమార్ స్వామి, అనిల్, అజయ్, స్వరూప్, తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాల్లో శిక్షణా తరగతులు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశానుసారం పట్టణంలోని గ్రేడ్ 1శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన తరగతులలో భాగంగా ఆదివారం ఉదయం విద్యార్థులచే కథలు, పుస్తకాలు చదివించారు. మల్లిక విద్యార్థులతో పేపర్ క్రాఫ్ట్‌లో ఫ్లవర్స్ తయారు చేయడం నేర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది జె.శ్యామల, రమేష్, రాము పాల్గొన్నారు.

క్షేత్ర స్థాయిలో క్రీడాకారులను గుర్తించాలి : లలిత్

మాట్లాడుతున్న ఆసియా అథ్లెటిక్స్ ఫెడరేషన్ అధ్యక్షులు లలిత్ బనోట్

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : క్షేత్ర స్థాయిలో నైపుణ్యం ఉన్న అథ్లెట్‌లను గుర్తించాలని ఆసియా అథ్లెటిక్స్ ఫెడరేషన్ అధ్యక్షులు లలిత్ బనోట్ రాష్ట్రంలోని జిల్లా సంఘాల ప్రతినిధులను ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ అథ్లెటిక్స్ అసోసియేషన్ (ఎపిఎఎ) వార్షిక సర్వసభ్య సమావేశం విజయవాడ గాంధీనగర్‌లోని ఓ హోటల్‌లో ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న జిల్లా, రాష్ట్ర సంఘం ప్రతినిధులకు లలిత్ బనోట్ జూమ్ ద్వారా దిశానిర్దేశం చేశారు. క్రీడాకారుడి ప్రతిభ రాష్ట్ర, దేశానికే తలమానికంగా నిలుస్తుందన్నారు. ప్రతిభ ఉన్న క్రీడాకారులతోనే మన దేశం ఖ్యాతి సాధిస్తుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సత్తా ఉన్న అథ్లెట్‌లకు కొదవ లేదని, క్షేత్ర స్థాయిలో పర్యటించి సత్తా ఉన్న క్రీడాకారులను గుర్తించాలని, అనంతరం వారికి ఉత్తమమైన శిక్షణ అందించి రాష్ట్ర, దేశం గర్వించదగ్గ క్రీడాకారులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్య జిల్లా, రాష్ట్ర సంఘాలపై ఉందన్నారు. నిడ్ జామ్ పోటీలకు తప్పని సరిగా అన్ని జిల్లాలు ప్రాతినిధ్యం వహించాలని, లేదంటే ఆయా జిల్లా సంఘాలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పారదర్శకంగా అథ్లెటిక్స్ పోటీలు

రాష్ట్రంలో అథ్లెటిక్స్ పోటీలను అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షకార్యదర్శులు కె.మధుసూధనరావు, ఏ.గౌతమ్‌కిరణ్ తెలిపారు. సమావేశం అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ ఏడాది రాష్ట్ర స్థాయి సీనియర్స్ పోటీలు గుంటూరులో, దక్షణ భారత అంతర జిల్లాల పోటీలు బాపట్లలో, అండర్ 23 రాష్ట్ర స్థాయి పోటీలు అనంతపురంలో, రాష్ట్ర స్థాయి జూనియర్స్ పోటీలు ఏలూరులో, ఏపీ క్రాస్ కంట్రీ పోటీలు కాకినాడలో నిర్వహించేందుకు తీర్మానం చేశామన్నారు. ఆసియా అథ్లెటిక్స్ సమాఖ్య అధ్యక్షులు లలిత్ బనోట్ ఆదేశాల మేరకు అన్ని జిల్లాలో అండర్ 10, అండర్ 12 పోటీలను నిర్వహిస్తామని, క్షేత్ర స్థాయిలో క్రీడా నైపుణ్యాలను గుర్తిస్తామన్నారు. దీని కోసం త్రీ మ్యాన్ కమిటీలను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు ఆన్‌లైన్ ఎంట్రీలు తీసుకుంటామని, క్రీడాకారులకు మంజూరు చేసే సర్టిఫికెట్‌లలో అత్యంత పారదర్శకంగా వ్యవరిస్తున్నామని, ప్రతి సర్టిఫికెట్‌ను ఆన్‌లైన్ చేస్తున్నామన్నారు. ఎపిఎఎకు కొత్తగా వెబ్‌సైట్ రూపొందిస్తున్నామన్నారు. జూనియర్ నేషనల్స్ సర్టిఫికెట్‌కు క్రీడా కోటా కల్పించాలని కోరుతూ ప్రభుత్వానికి వినతిపత్రం ఇచ్చామన్నారు. ఈ సమావేశంలో దక్షణ భారత అథ్లెటిక్స్ మానటరింగ్ కమిటీ ఛైర్మన్ ఆకుల రాఘవేంద్రరావు, ఏపీఏఏ కోశాధికారి సి.హెచ్.సత్య నారాయణ, ఉపాధ్యక్షులు టి.హరిబాబు పాల్గొన్నారు.

వేదాంతు లెర్నింగ్ సెంటర్ ప్రారంభం

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : ప్రముఖ విద్యా వేదిక అయిన వేదాంతు, తిరుపతిలోని న్యూ మారుతి నగర్‌లో సరికొత్త లెర్నింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేసిందని సంస్థ ఇంచార్జి కె.ప్రతాప్ తెలిపారు. నగరంలోని వేదాంత సంస్థ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటికే విజయవాడ నగరంలో ప్రారంభించామని మంచి ఆదరణ పొందుతుందని అన్నారు. తిరుపతిలో లెర్నింగ్ సెంటర్‌ను ప్రారంభించడం ద్వారా అధిక నాణ్యత గల విద్యను మరింత సరసమైనదిగా అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యం వైపు అడుగు వేస్తున్నట్లు తెలిపారు. అభ్యాస నమూనా అత్యాధునిక సాంకేతికత, డేటా ఆధారిత బోధన, వ్యక్తిగతీకరించిన మార్గదర్శకత్వాన్ని మిళితం చేసి ప్రభావవంతమైన అభ్యాస అనుభవాలను అందిస్తుందని తెలిపారు. 100 శాతం ఆఫ్‌లైన్ కేంద్రాల్లో వేగంగా విస్తరిస్తున్న నెట్‌వర్క్‌తో, జెఇఇ, నీట్, స్టేట్ బోర్డ్ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు వ్యక్తిగతీకరించిన విద్య కోసం వేదాంతు కొత్త బెంచ్‌మార్క్‌ను నిర్దేశిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

31 వరకు ఉచిత క్రికెట్ కోచింగ్

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని సమ్మర్ కోచింగ్ సెంటర్‌ను ఆదివారం స్థానిక ఎంఎల్‌ఎ శ్రీరామ్ రాజగోపాల్ ప్రారంభించారు. ఈ నెల 4 నుండి మే 31 వరకు కోచింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కెడిసిఎ, బివి సాగర్ స్పోర్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నెక్ట్స్‌లో శిక్షణ తీసుకుంటున్న క్రీడాకారులకు మీసాల మనోజ్ కుమార్ సౌజన్యంతో క్రికెట్ బ్యాట్స్, బ్యాటింగ్ గ్లౌజులు, క్రీడా సామాన్లు ఎంఎల్‌ఎ తాతయ్య చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రికెటర్లు నోముల రఘు, బీవీ సుధీర్, మనోజ్ కుమార్, పితాని శ్రీనాథ్ పాల్గొన్నారు.

సెంటర్ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాజగోపాల్

విజేతలతో నిర్వాహకులు

ముగిసిన చెస్ పోటీలు

విజేతలుగా జస్వంత్, మోదితా రెడ్డి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : కృష్ణా జిల్లా చెస్ అసోసియేషన్. ఆధ్వర్యంలో కానూరులోని స్కాట్ స్పైన్ స్కూల్‌లో జరుగుతున్న రాష్ట్ర స్థాయి చెస్ పోటీల్లో పి.జస్వంత్, వి.మోదిత రెడ్డి విజయం సాధించారు. స్కాట్ స్పైన్ స్కూల్‌లో ఆదివారం ఫైనల్ పోటీలు జరిగాయి. అండర్ –9 విభాగంలో జరిగిన టోర్నమెంట్‌లో బాలుర విభాగంలో 97 మంది, బాలికల విభాగంలో 37 మంది క్రీడాకారులు పాల్గొనగా ఏడు రౌండ్లుగా పోటీలు నిర్వహించినట్లు నిర్వాహకులు ఎస్.ఎస్.ఫణి కుమార్ తెలిపారు. అనంతరం సాయంత్రం జరిగిన ముగింపు కార్యక్రమంలో నగర ప్రముకులు కె.ఆర్. శేషాద్రి రావు, స్కాట్ స్పైన్ స్కూల్ సిఇఒ ఓ కొడాలి జాహ్నవి, ప్రిన్సిపాల్ చరసాని ప్రతిమ, ప్రముఖ చెస్ కోచ్ ఎస్. కె.ఖాసిం, ప్రముఖ వైద్యులు డాక్టర్ సౌజన్య, టోర్నమెంట్ చీఫ్ ఆర్బిటర్ రాజీవ్ పాల్గొని విజేతలకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా విజేతల వివరాలు తెలిపారు.

బాలురు : పి.జస్వంత్ ఏడు పాయింట్లు సాధించి ప్రథమ స్థానం సాధించగా, పి.జయ సాకేత్ ఆరు పాయింట్లు సాధించి రెండవ స్థానం సాధించారు.

బాలికలు : వి.మోదిత రెడ్డి 6.5 పాయింట్లు సాధించి ప్రథమ స్థానం, వై.శ్రీ నిఖిల 5.5 పాయింట్లు సాధించి రెండవ స్థానం సాధించింది.వీరు జూన్ నెలలో జరిగే జాతీయ స్థాయి చెస్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ తరపున పాల్గొంటారని ఫణి కుమార్ తెలిపారు.

గొల్లపాలెం గట్టు కొండ ప్రాంతంలో పర్యటన

ప్రజాశక్తి - వన్‌టౌన్ : భారీ వర్షం ఈదురు గాలులకు 50వ డివిజన్ గొల్లపాలెం గట్టుకొండ ప్రాంతాల్లో పలుచోట్ల చెట్లు కొమ్మలు విద్యుత్ వైర్లు తెగిపడ్డాయి. ఈ సందర్భంగా గొల్లపాలెం గట్టు కొండ ప్రాంతంలో డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు ఆదివారం ఆయా ప్రాంతాల్లో పర్యటించారు. కె.వీర్రాజు ఇంటి వద్ద, ఎ.అన్నపూర్ణ ఇంటి వద్ద వి.శివ ఇంటివద్ద చెట్లు కొమ్మలు ఇళ్ళపై పడినవి గొడుగు వెంకటేశ్వరరావు ఇంటి వద్ద విద్యుత్ వైర్లు తెగి పడ్డాయి. ఆయా సమస్యలపై మున్సిపల్ అధికారులకు ఎలక్ట్రిసిటీ అధికారులకు వెంటనే ఫిర్యాదు చేశారు. స్పందించిన అధికారులు సిబ్బందిని పంపించి తగు చర్యలు తీసుకున్నారు. మంజూరైన రిటైనింగ్ వాల్ త్వరగా టెండర్స్ ప్రక్రియలు పూర్తి చేసి నిర్మాణ పనులను చేపట్టాలని ఈ సందర్భంగా కమిషనర్‌కి సత్యబాబు విజ్ఞప్తి చేశారు. విద్యుత్ వైర్లపై ఉన్న చెట్టుకొమ్మలు కూడా అన్ని చోట్లా పూర్తిగా తొలగించాలని ఎలక్ట్రిసిటీ అధికారులను కోరారు. క్వారీ పరిసరాల్లో ప్రమాదకరంగా ఉన్న చెట్లు తొలగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ పర్యటనలో సిపిఎం డివిజన్ నాయకులు జి.నాగరాజు ఎస్.దుర్గారావు, రవి, దివ్య, తదితరులు పాల్గొన్నారు.

కొండప్రాంతాన్ని పరిశీలిస్తున్న సత్యబాబు

ఉచిత సమ్మర్ క్యాంపు ప్రారంభం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని చిల్లకల్లు గ్రామంలో జగ్గయ్యపేట రోడ్డులో నూతనంగా ప్రారంభించనున్న విఆర్‌స్కూల్ ఆధ్వర్యంలో ఉచిత సమ్మర్ క్యాంపును ఆదివారం చిల్లకల్లు ఎస్ఐ టి.సూర్య శ్రీనివాస్, మండల విద్యాశాఖాధికారి ఎల్ చిట్టిబాబుతో కలిసి ప్రారంభించారు. ఈ క్యాంప్ ఈ నెల 4వ నుంచి మే 30వ తారీకు వరకు కోచింగ్ ఏర్పాటు చేశారు. క్యాంపులకు ఒక్క విఆర్ స్కూలు పిల్లలు మాత్రమే కాదు. అందరు స్కూలు పిల్లలు అర్హులేనని, రోజు ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటల వరకు ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. కరాటే మగ పిల్లలకు బ్లాక్ బెల్ట్ 3 డాన్ నాయక్ చే, ప్రత్యేకంగా ఆడపిల్లలకు లేడీ కరాటే, బ్లాక్ బెల్ట్ మాస్టర్లచే శిక్షణ ఇప్పించడం, స్పోకెన్ ఇంగ్లీష్‌ను మిస్ బైజు పాల్ ఇంగ్లీష్ లిటరేచర్ చే శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూలు యాజమాన్యం తరపున ప్రెసిడెంట్ ధరణికోట రంగనాయకి, సెక్రటరీ ధరణికోట వెంకటరమణ, ప్రిన్సిపాల్ కొత్త లక్ష్మి, వంశీ తదితర టీచర్లు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సమ్మర్ క్యాంపును ప్రారంభిస్తున్న ఎస్ఐ సూర్య శ్రీనివాస్, ఎంఇఒ చిట్టిబాబు, తదితరులు

కృష్ణాజిల్లాలో భారీ వర్షం

- గాలులకు నేలవాలిన వృక్షాలు
- రోడ్లపై నిలిచిన వర్షపు నీరు
- మొక్కజొన్న, అరటి పంటలకు తీవ్ర నష్టం

ఉయ్యూరు మండలం కడవకొల్లులో పడిపోయిన పశువులపాక

ప్రజాశక్తి ఉయ్యూరు : ఉయ్యూరులో ఆదివారం ఉదయం గాలి, వాన భీబత్సం సష్టించింది. ఆకాశంలో నల్లటి మబ్బులు కమ్మి ఈదురుగాలితో కూడిన భారీ వర్షానికి పలుచోట్ల రోడ్డకడ్డంగా పెద్ద వక్షాలు నేలకూలగా, మొక్కజొన్న, అరటి పంటలకు నష్టం వాటిల్లింది. దాదాపు గం టన్నరకు పైగా ఎడతెరపిలేకుండా గాలులతో కూడిన వర్షానికి రోడ్లపై మోకాలు లోతు న నీరునిలవగా ప్రజలు ఇబ్బంది పడ్డారు. ఉయ్యూరు కాటూరు ఆర్అండ్ బి రోడ్డులో మార్కెట్ యార్డు సమీపాన పెద్ద వక్షం రోడ్డుపై అడ్డంగా పడడంతో కొంతసేపు రాక పోకలకు ఇబ్బంది కలిగింది. ప్రభుత్వ హాస్పిటల్ సమీపాన తాటిచెట్టు విద్యుత్ తీగల పై వాలింది. రోడ్లపై పడిన చెట్లను మండల తహసీల్దార్ సురేశ్ కుమార్, గండిగుంట కార్యదర్శి కుమార్, రెవిన్యూ, అగ్నిమాపకశాఖలకు తెలియజేసి జేసీబీ తో తొలగింపజేశారు. ఉయ్యూరు పట్టణంలో ప్రధాన రహదారులైన కాటూరు రోడ్డు, బస్ స్టాండ్ రోడ్ల లో మోకాలు లోతున వర్షపునీరు నిలవగా వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలిగింది.

కూలిన పశువుల చావిడి : గాయపడిన గేదెలు

హెూరుగాలి, జోరువానకు కడవకొల్లులో పశువుల చావిడి నేలకూలగా గేదెలకు గాయాలయ్యాయి. వీర్ల వెంకటేశ్వరరావు గేదెలు పెంచుతూ చిన్నగా పాలవ్యాపారం చేస్తుంటాడు. ఆదివారం ఉదయం పెనుగాలులతో కూడి భారీ వర్షానికి చావిడి కూలి అందులో ఉన్న గేదెలు, దూడలపై పడింది. వర్షం ఆగిన తరువాత స్థానికులసహాయంతో కూలిన చావిడిని తొలగించగా నాలుగు గేదెలకు గాయాలైనట్టు వెంకటేశ్వరరావు తెలిపారు.

కంకిపాడు మండలంలో రోడ్డుపై పడిన చెట్టు

కంకిపాడులో కూలిన భారీ వృక్షం

ప్రజాశక్తి-కంకిపాడు : ఆదివారం కురిసిన భారీ వర్షానికి కంకిపాడులోని స్థానిక బ్యాంక్ కాలనీ దగ్గర మెయిన్ రోడ్డుపై ఈదురుగాలులకు వక్షం అడ్డంగా పడింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కంకిపాడు బందర్ రోడ్డు, బొడ్డ పాడు రోడ్, అంబేద్కర్ నగర్‌లలో ఇళ్ల పైన చెట్లు పడ్డాయి. కంకిపాడు ఉపసర్పంచ్ రాచూరి చిరంజీవి, యెనుగ జయ౹ు కొండా నాగేశ్వరావు, విక్రమ్ సహాయక చర్యల్లో పాల్గొన్నారు.

అకాల భారీ వర్షం... మామిడికి నష్టం..

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలంలో ఆదివారం అకాల భారీ వర్షం కురిసింది. గంటపాటు ఈదురు గాలులతో కూడిన వర్షం కురవడంతో జనం తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. మురుకు కాలవల్లో నీరు రోడ్లపై ప్రవహించింది. ప్రయాణికులు తడవకుండా ఉండేందుకు రోడ్డు పక్కన షాపుల్లోకి పరుగులు తీశారు. కరెంటు సరఫరా నిలిచిపోయింది. ఇదిలా ఉండగా ఈదురుగాలులకు మామిడికాయలు రాలిపోయాయి. గొల్లనపల్లి, చిక్కవరం, వీరపనేని గూడెం, పురుషోత్త పట్నం, సూరంపల్లి గ్రామాల్లో మామిడి తోటలు విస్తారంగా ఉన్నాయి. కాయల కోతలు జరుగుతున్నాయి. పచ్చళ్ళు సీజన్ కావడంతో రసాల కాయలకు డిమాండ్ ఉంది. ఈ తరుణంలో ఈదురుగాలతో వర్షం కురవడం వల్ల కాయలు రాలిపోయాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మార్కెట్లో రేటు కూడా ఉండదని చెబుతున్నారు. ఈ ఏడాది అసలే కాపు తగ్గిందని, ఈ తరుణంలో భారీ వర్షం వల్ల ఉన్న కాయలు నేలరాలి ధర లేకుండా పోతుందని తెలిపారు. ఇటీవల వరసగా వర్షాలు కురవడం వల్ల మామిడికి ఇబ్బందిగా మారిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు కూరగాయ తోటలైన టమాటా, దోసకాయ, దొండకాయ పంటలకు నష్టం కలిగిందని చెప్తున్నారు.

పిడుగుపాటుకు యువకుడి మృతి
మరో యువకుడిని గాయాలు

ప్రజాశక్తి-ఘంటసాల : పిడుగుపాటుకు యువకుడు మతి చెందిన సంఘటన ఆదివారం మధ్యాహ్నం శ్రీకాకుళం - గాజుల్లంక మధ్య కష్ణానది రేవులో జరిగింది. సేకరించిన వివరాల ప్రకారం మొవ్వ మండలం కోసూరు గ్రామానికి చెందిన మాతంగి సుప్రదీప్(23) వెల్డింగ్ వర్క్ చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. తన స్నేహితుడు పాగోలు అనిల్ కుమార్ తో కలిసి బైక్ పై తెనాలి వెళ్లేందుకు ఘంటసాల మండల పరిధిలోని శ్రీకాకుళం వచ్చారు. అక్కడి నుంచి కష్ణానది రేవు గుండా గాజుల్లంక వైపుకు వెళ్తున్న క్రమంలో ఆదివారం మధ్యాహ్నం ఉరుములతో కూడిన వర్షం పడింది. ఈ క్రమం లో ఒక్కసారిగా పిడుగు పడటంతో సుప్రదీప్ ముఖానికి, తలకు, చాతిభాగంలో గాయమై అక్కడికక్కడే మతి చెందాడు. తన స్నేహితుడు అనిల్ కుమార్ కు స్వల్ప గాయాలు కావటంతో ఆసుపత్రికి తరలించారు. సుప్రదీప్ కు భార్య, రెండేళ్ల కుమారుడు కలడు. తెనాలిలో వెల్డింగ్ పనులు మాట్లాడేందుకు వెళ్తుండగా, ప్రమాదం జరిగింది.

టిజివిఎస్ సెక్రటరీ శ్రీనివాసరావు మృతి

ప్రజాశక్తి-గన్నవరం : టీజీవిఎస్ గన్నవరం ఎంప్లాయిస్ కల్చరల్ అసోసియేషన్ సెక్రటరీ బొబ్బా శ్రీనివాసరావు (69) శనివారం రాత్రి ఆకస్మికంగా గుండెపోటు రావడంతో మృతిచెందారు. ఆయనకు భార్య, ఒక కుమార్తె ఉన్నారు. ది గూడవల్లి వెంకట సుబ్బయ్య ఎంప్లాయిస్ కల్చరల్ అసోసియేషన్‌లో ఆయన కీలక బాధ్యతలు పోషించారు. అసోసియేషన్ అభివద్ధికి శక్తివంచన లేకుండా పాటుపడ్డారు. వేములపల్లి కోదండ రామయ్య కళాశాలలో అధ్యాపకుడిగా సుదీర్ఘ కాలం పాటు పనిచేశారు. మంచి అధ్యాపకుడిగా గుర్తింపు పొందారు. ఎంతోమంది విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దడంలో ఆయన చేసిన కషి ఎనలేనిది. శ్రీనివాసరావు కుమార్తె ఆస్ట్రేలియాలో ఉండడంతో అక్కడ నుంచి రావాల్సి ఉన్నది. ఆయన భౌతిక కాయాన్ని పిన్నమనేని ఆసుపత్రిలో ఉంచారు. సోమవారం మధ్యాహ్నం అంతిమక్రియలు జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

20న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - గుడివాడ : మే 20న జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ కష్ణా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో, గుడివాడ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు అందరూ పాల్గొనాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్‌సిపి రెడ్డితో కలిసి ఆశా వర్కర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి ధనశ్రీ పిలుపునిచ్చారు. ఆదివారం గుడివాడ సిపిఎం కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ లేబర్ కోడ్ రద్దు చేయాలని, కనీస వేతనాలు చెల్లించాలని, కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్‌ని ఆశాలుగా మార్చాలని, ఒప్పంద జీవోలు విడుదల చేయాలని, ఆశా నియామకాలు ప్రభుత్వమే చేపట్టాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని, పీహెచ్సీ మీటింగ్‌కి టీఏ, డిఎలు ఇవ్వాలని, ఆశాలకు సంబంధం లేని పనులు చేయించరాదని వివిధ డిమాండ్ల కోసం చేస్తున్న సమ్మెను జయప్రదం చేయాలన్నారు. ఈ సమ్మెలో ఆశా వర్కర్లు అందరు పాల్గొని పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు ఎం. సరోజ, ఏ భవాని, డి లక్ష్మీ ప్రసన్న, వి కష్ణకుమారి, డి అదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మినుము కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-అవనిగడ్డ : రైతులకు మేలు చేసేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన మినుము కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ సూచించారు. ఆదివారం మండల పరిధిలోని మోదుమూడి రైతు సేవా కేంద్రంలో నాఫెడ్ మార్క్ ఫెడ్ సంయుక్త ఆధ్వర్యంలో మినుము కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్వింటా మినుములను రూ. 7400 కు కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. మండలంలో 500 క్వింటాళ్ల మినుములు కొనుగోలు అంచనాతో ఈ కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మోదుమూడి, దక్షిణ చిరువోలు లంక, పులిగడ్డ, వేకనూరు గ్రామాలతో పాటు మండల పరిధిలోని మిగిలిన గ్రామాల రైతులు కూడా ఈ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రాం, జనసేన సీనియర్ నాయకులు బచ్చు వెంకట్ నాథ్, ప్రసాద్ ఏవో వి శౌరమ్మ, టిడిపి జనసేన గ్రామ అధ్యక్షులు బచ్చు మల్లికార్జునరావు, బచ్చు వెంకటనారాయణ పాల్గొన్నారు.

కొండలమ్మను దర్శించుకున్న యాత్రికులు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : జిల్లాలో ప్రసిద్ధిగాంచిన మండలంలోని వేమవరం గ్రామంలో వేంచేసియున్న కొండలమ్మ అమ్మవారిని అధిక సంఖ్యలో యాత్రికులు ఆదివారం దర్శించుకున్నారు. ఆదివారం సందర్భంగా సుమారు 25వేల మంది యాత్రికులు దర్శించుకున్నారు. అత్యధిక స్థాయిలో యాత్రికులు అమ్మవారికి పాల పొంగళ్ళు సమర్పించి వారి మొక్కుబడులు తీర్చుకున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి ఆకుల కొండలరావు ఒక ప్రకటనలో తెలిపారు. దర్శనానికి విచ్చేసిన యాత్రికులకు తాగునీరు, మజ్జిగ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే దేవస్థానం వద్ద ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా యాత్రికులు అమ్మవారిని దర్శనం చేసుకునేందుకు తగు

ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. దేవస్థానం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గుడ్లవల్లేరు ఎస్సై ఎన్ వివి సత్యనారాయణ వారి సిబ్బంది బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

కార్టూనిస్ట్‌కు జాతీయస్థాయి బహుమతి

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఉయ్యూరు మండలం కలవపాముల గ్రామానికి చెందిన ప్రముఖ కార్టూనిస్టు హరికృష్ణ నాగేశ్వరం జాతీయ స్థాయిలో ఘనత సాధించారు. ప్రపంచ కార్టూనిస్ట దినోత్సవం సందర్భంగా కార్టూన్‌వాచ్ మాసపత్రిక ఆధ్వర్యంలో, చత్తీస్‌గఢ్ సాంస్కతిక శాఖ, చత్తీస్‌గఢ్ టూరిజం బోర్డుల సహకారంతో జరిగిన జాతీయ కార్టూన్ పోటీలో హరి కష్ణ గీసిన కార్టూన్‌కు ప్రత్యేక బహుమతి లభించింది. ఈ విజయాన్ని పురస్కరించుకుని హరి కష్ణ మాట్లాడుతూ కార్టూన్ వాచ్ మాసపత్రిక సంపాదకులకు, పోటీ న్యాయనిర్ణేతలకు కతజ్ఞతలు తెలిపారు. తనకు ఈ బహుమతి మరింత ప్రోత్సాహం అందించిందని ఆయన పేర్కొన్నారు. గతంలో కూడా హరికృష్ణ రాష్ట్ర, జాతీయ,



అంతర్జాతీయ స్థాయిల్లో అనేక బహుమతులు అందుకున్నారు. ఈ మధ్యకాలంలో ఆయన "హరి కష్ణ కార్టూన్స్" అనే పేరుతో కార్టూన్ల పుస్తకాన్ని వెలువరించడం విశేషం. అంతే కాదు, సోషల్ మీడియా వేదికలపై ఉన్న ఫాలోయింగ్ ను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం "సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్" అవార్డు కూడా ఇచ్చింది.

వైసిపి నాయకుల పాదయాత్ర

ప్రజాశక్తి- నందివాడ : మాజీ మంత్రి కొడాలి నాని గుండె ఆపరేషన్ విజయవంతం కావడంతో నందివాడ గ్రామం నుండి వెన్ననపూడి గ్రామంలోని లూర్దు మాత చర్చి వరకు వైఎస్సార్ సీపీ నాయకులు పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్రలో పామర్రు నియోజకవర్గ ఇన్చార్జి కైలే అనిల్ కుమార్, దుక్కిపాటి శశిభూషణ్, పాలడుగు రాంప్రసాద్, గొర్ల శ్రీను, పెయ్యల ఆదాం, దేశి రెడ్డి రామ్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహిళలపై వేధింపులు అవాస్తవం : ఇఒ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఇంద్రకీలాద్రిపై మహిళా సెక్యూరిటీ గార్డ్ లావణ్య కుమారి, మీడియా పర్సన్ మోహన్ మధ్య జరిగిన వివాదం గురించి ఆలయ కార్యనిర్వాహణాధికారి కె.రామచంద్రమోహన్ వీడియో ఫుటేజ్ పరిశీలన చేయాలని సహాయ కార్యనిర్వహణాధికారులను ఆదివారం ఆదేశించారు. బాధిత మహిళ స్థానిక పోలీస్ శాఖ వారిని సంప్రదించడంలో సహకరించి, ఫిర్యాదు చేయడం, ఫిర్యాదు నమోదు విషయంలో స్థానిక పోలీస్ అధికారులతో మాట్లాడారు. కొందరు మహిళలు వేధింపులు ఎదుర్కొంటున్నట్టుగా జరుగుతున్న ప్రచారంపై తగు ఆధారాలు సేకరిస్తున్నామని కార్యనిర్వాహణాధికారి తెలిపారు. దేవస్థానంలో మహిళలకు రక్షణ విషయంలో సోషల్ మీడియా వేదికగా పలు అవాస్తవాలు కొందరు ప్రచారం చేస్తున్నారని, ఇది తొందరపాటు చర్య అని అన్నారు. మహిళా సిబ్బంది, భక్తుల భద్రత విషయంలో దేవస్థానంలో ఎటువంటి లోటు పాట్లు లేవని, ఆదివారం ఉదయం జరిగిన సంఘటనలో బాధితురాలి పక్షంగా వివరాలు సేకరించామని, తగు ఆధారాలు పరిశీలించి, ఈ వివాదం వ్యక్తిగతమా లేదా ఏదైనా ఇతర కారణాలు ఉన్నాయా అనేది విచారణ చేస్తున్నట్లు తెలిపారు. పోలీస్ శాఖ వారికి దేవస్థానం నుండి అన్ని విధాలుగా సహకరిస్తున్నామని కార్యనిర్వహణాధికారి వివరించారు. ఈ ఘటనపై పోలీస్ విచారణ జరుగుతుందని, విచారణ స్థాయిలో కామెంట్స్ చేసి, విచారణ ప్రభావితం చేయకుండా, చట్టపరధిని ప్రతి ఒక్కరూ గౌరవించేలా వ్యవహరించాలని తెలిపారు. విధి నిర్వహణలో ఉన్న దేవస్థానం సిబ్బందికి అన్ని విధాలా దేవస్థానం నుండి ప్రొటెక్షన్ ఉంటుందని, అందుకే సంఘటన జరిగిన వెంటనే ఉన్నతస్థాయిలో స్పందించి, తగు చర్యలు తీసుకుని, ప్రాథమిక విచారణ జరిపించామని చెప్పారు. వెంటనే మహిళా సెక్యూరిటీ గార్డుల ఫిర్యాదు మేరకు జరిగిన విషయంపై ఇరువురు దేవస్థానం సహాయ కార్యనిర్వహణాధికారులతో వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయించామని అన్నారు. ఈ విషయంపై వాస్తవాలు విచారణ చేసి తగు చర్యలు తీసుకోవాలని పోలీస్ వారిని కోరామని కార్యనిర్వహణాధికారి పేర్కొన్నారు.

నెట్టెంకు సన్మానం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : కృష్ణాజిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చెర్మన్‌గా నియమితులైన నెట్టెం శ్రీ రఘురామ్‌ను ఆదివారం జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ తరపున ఆత్మీయంగా సన్మానించారు. బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అన్నెపాగ సుందరరావు, జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ వెల్ఫేర్ వింగ్ పర్యవేక్షకులు గండికోట శ్రావణ్ కుమార్ నెట్టెం రఘురామ్‌ను కలిసి పూలమాలలు, శాలువలతో సత్కరించి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి - మైలవరం : మండలంలోని వెల్వడం శ్రీమతి లక్కిరెడ్డి పాపులమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల సహకారంతో వెల్వడం మెయిన్ సెంటర్ నిర్వహిస్తున్న మజ్జిగ పంపిణీ ఆదివారం కొనసాగింది. కుడుముల గౌతంరెడ్డి జ్ఞాపకార్థం వారి సోదరులు డాక్టర్ కుడుముల అనిల్ కుమార్ రెడ్డి, (అమెరికా) సహకారంతో 600 మందికి మజ్జిగ పంపిణీ చేసినట్లు పూర్వ విద్యార్థుల సంఘం నాయకులు గూడూరు నాగిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు తాళ్లూరి మురళి, అంబటి కేశవరావు, ఆనం వెంకటేశ్వరరావు, వేముల సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మల్లాది విష్ణు

బ్రాహ్మణ సేవా సంఘం వివాహ పరిచయ వేదిక

విజయవాడ : పేద బ్రాహ్మణులకు చేయూతనందించడంలో గాయత్రీ సొసైటీ, బ్రాహ్మణ సేవా సంఘం పాత్ర అభినందనీయమని మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. బ్రాహ్మణ వధూవరుల వివాహ పరిచయ కార్యక్రమం బ్రాహ్మణ సేవా సంఘం, గాయత్రీ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం సత్యనారాయణపురంలోని శ్రీ గాయత్రి కళ్యాణ మండపంలో జరిగింది. కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఎ మల్లాది విష్ణు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. బ్రాహ్మణ సామాజికవర్గ అభ్యున్నతికి దశాబ్ధకాలంగా గాయత్రీ సొసైటీ చేస్తున్న సేవలు అభినందనీయమని ఈ సందర్భంగా మల్లాది విష్ణు అన్నారు. మరీముఖ్యంగా కరోనా కష్టకాలంలో పేద బ్రాహ్మణులకు చేయూతనందించడంలో, మెడికల్ క్యాంపులు నిర్వహించడంలో సొసైటీ పాత్ర మరువరానిదన్నారు. బ్రాహ్మణ వివాహ పరిచయ వేదికకు మంచి ఆదరణ లభిస్తోందని విష్ణు అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా నిరుపేద బ్రాహ్మణ కుటుంబాలకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ శర్వాణి మూర్తి, బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు కొప్పరపు బలరాం, శ్రీరామ చంద్రమూర్తి, తణుకు రామకృష్ణ, కొప్పరపు మారుతీ, జె.కె.సుబ్బారావు, చల్లా సుధాకర్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

చర్మ సంరక్షణకు జాగ్రత్తలు అవసరం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : చర్మ సంరక్షణ కోసం ప్రతి ఒక్కరూ జాగర్తలు తీసుకోవాలని ప్రముఖ కాస్మోటాలజిస్ట్ డాక్టర్ గీతికా మిట్టల్, అన్నారు. చర్మ సంరక్షణపై నగరంలోని ఓ హోటల్‌లో ఆదివారం సదస్సు జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆహారం మన బాహ్య రూపంలో కీలక పాత్ర పోషిస్తుందని నమ్ముతారన్నారు. చర్మ సమస్యలకు, ముఖ్యంగా ముడతలు, సన్నని గీతలకు చికిత్స చేయడానికి, రోజువారీ భోజనంలో బాదం, పెరుగు వంటి పోషకమైన ఆహారాలు, ఇతర ఆరోగ్యకరమైన ఎంపికలను చేర్చుకోవాలని ఆమె అన్నారు. యవ్వనంగా మెరిసే చర్మం కోసం బాదం, సాల్మన్, చిలగడదుంప, సిట్రస్ పండ్లు, పెరుగును ఆహారంలో చేర్చుకోవాలి. అని తెలిపారు. ఈ ఐదు యాంటీ-ఏజింగ్ సూపర్‌ఫుడ్‌లను తీసుకోవడం ద్వారా యవ్వనంతో మెరిసే చర్మాన్ని పొందవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు అడిగిన ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

గుర్రాన్ని అడ్డు పెట్టుకుని గంజాయి అమ్మకం

ప్రజాశక్తి - వత్సవాయి : వత్సవాయి మండల కేంద్రం వత్సవాయి గ్రామంలో కొంతమంది గుర్రాన్ని అడ్డుపెట్టుకొని గంజాయి విక్రయిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. పోలీసులకు సమాచారం అందడంతో సంఘటనా స్థలానికి వెళ్లగా వారికి చిక్కకుండా గంజాయి అమ్మకందారులు పరారయ్యారు. దీంతో సంఘటనా స్థలంలో ఉన్న గుర్రం, మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పోలీసులు స్వాధీనం చేసుకున్న గుర్రం

కెవిఆర్ కళాశాల పూర్వ విద్యార్థుల సమావేశం

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ కె.వి.ఆర్ కళాశాల 1998 - 2001లో బిఎస్‌సి ఎంపిసి తెలుగు మీడియం విద్యార్థుల ఆత్మీయ సమావేశం రైతుపేట రామకృష్ణ ప్లాజాలో ఆదివారం జరిగింది. కళాశాల పూర్వ విద్యార్థులు, అధ్యాపక బృందం పాల్గొన్నారు. కళాశాలలో బిఎస్‌సి డిగ్రీ పూర్తి చేసి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా స్నేహితులు ఆత్మీయ పలకరింపులు చేసుకున్నారు. కార్యక్రమంలో కెవిఆర్ కళాశాల పూర్వ ప్రిన్సిపాల్ వి.ఆంజనేయులు, టి.కోటేశ్వరావు, ఎన్.శివప్రసాద్, అధ్యాపక బృందం స్వామి, రజనీకాంత్, కె.నరసింహారావు, షర్మిల, వాసుదేవరావు, సాంబశివరావు, లగడపాటి సంగయ్య తదితరులు పాల్గొన్నారు.

సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేస్తున్న ఎంఎల్ఎ సౌమ్య

సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పట్టణం లోని కాకాని నగర్‌లో ఎపి ప్రభుత్వ విప్, ఎంఎల్ఎ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.35,30,737లు విలువైన చెక్కులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, కూటమి నాయకులు కలిసి ఎపి ప్రభుత్వ విప్ ఎంఎల్ఎ తంగిరాల సౌమ్య లబ్ధిదారులకు స్వయంగా చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రజల బాధలను అర్థం చేసుకొని వారికి సకాలంలో ఆర్థిక సాయం అందించడం ప్రభుత్వ విధానాల ప్రధాన లక్ష్యమన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఎంతో మంది నిరాశ్రయుల జీవితాల్లో వెలుగు నింపుతున్నామని పేర్కొన్నారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు, తీవ్రమైన అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారు, అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వారు వీరందరికీ ఈ చెక్కులు ఒక భరోసా అని తెలిపారు.

20న కార్మిక సమ్మెను జయప్రదం చేయండి

22వ డివిజన్‌లో సంతకాలు సేకరిస్తున్న సిపిఎం నాయకులు

ఎ.కొండూరులో పతాకావిష్కరణ అనంతరం మాట్లాడుతున్న లక్ష్మారెడ్డి

ప్రజాశక్తి -విజయవాడ : పెంచిన కరెంటు ఛార్జీలు తగ్గించాలని, స్మార్ట్ మీటర్లు పెట్టొద్దని ఈ నెల 7న జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఇంటింటికి తిరిగి సంతకాల సేకరణ 22వ డివిజన్లో సిపిఎం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం తూర్పు సిటీ కార్యదర్శ వర్గ సభ్యులు బత్తుల చిన్నారావు, పార్టీ నాయకులు గోకా సూర్యనారాయణ, పరుపు రెడ్డి కొండ విజ్జి, అప్పారావు, చల్లా ఉపేంద్రయ్య, కొప్పిశెట్టి శ్రీనివాసరావు, తూలుగు సూరిబాబు ఎ.శివ జూపూడి బాబు తూలుగు యేసు ఎర్రన్న తదితరులు పాల్గొన్నారు.

ఎ.కొండూరు : ఈ నెల 20న జరిగే కార్మిక సమ్మె ను జయప్రదం చేయాలని కోరుతూ ఆదివారం ఎ.కొండూరు మండలం రేపూడి గ్రామంలో మండల సిఐటియు ఆధ్వర్యంలో మేడే వారోత్సవాల్లో భాగంగా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు జి.లక్ష్మారెడ్డి అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి జెట్టి వెంకటేశ్వరావు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం లేబర్ కోడ్‌లు తీసుకు వచ్చి కార్మిక చట్టాలు రద్దు చేసి కార్మికులకు ఏ హక్కులూ లేకుండా చేసిందన్నారు. దేశ సంపదను కార్పొరేట్‌లకు దోచిపెట్టి, ప్రజలపైన భారాలు మోపుతుందన్నారు. రోజుకు 8 గంటల నుంచి 12 గంటల వరకు పని చేయించుకోవడానికి యజమానులకు అనుకూలంగా కార్మికులను కట్టు బానిసలుగా మార్చిందన్నారు. కార్మిక చట్టాలు రక్షణ కోసం, ప్రభుత్వ రంగసంస్థలు ప్రవేటీకరణకు వ్యతిరేకంగా భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు కొనసాగించి సంక్షేమ పథకాలు అమలు కోసం జరిగే సమ్మెలో కార్మికులందరు పాల్గొని జయ ప్రదం చేయాలని కార్మికులకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల కార్యదర్శి ఇస్సాకు మాస్టర్ పాల్గొని మాట్లాడుతూ మేడే స్ఫూర్తితో కార్మికులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

సిపిఎం నుండి తమ్మిశెట్టి లక్ష్మణరావు బహిష్కరణ

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ పట్టణంలో సిపిఎంసభ్యుడుగా ఉన్న తమ్మిశెట్టి లక్ష్మణరావును సిపిఎం విధి విధానాలకు వ్యతిరేకంగా వ్యవహరించడం వల్ల క్రమశిక్షణ చర్యల్లో భాగంగా పార్టీ నుండి బహిష్కరించామని సిపిఎం గుడివాడ పట్టణ కార్యదర్శి ఆర్‌సిపి రెడ్డి తెలిపారు. ఆదివారం గుడివాడ సిపిఎం కార్యాలయంలో ఆర్‌సిపి మీడియాతో మాట్లా డుతూ పార్టీ విచ్ఛిన్నకులతో కలిసి పార్టీ క్రమశిక్షణకు విరుద్ధంగా వ్యవహరించడం వల్ల లక్ష్మణరావును పార్టీ నుండి బహిష్కరించామన్నారు. గుడివాడ పట్టణ కమిటీ సభ్యులు పి రజిని, వి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బోబ్బా గోవర్ధన్

నవ్యాంధ్ర భవితను మార్చనున్న క్వాంటం వ్యాలీ టెక్ పార్క్ : టిడిపి

ప్రజాశక్తి-అవనిగడ్డ : అమరావతి పనుల పునర్నిర్మాణంలో భాగంగా ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడులు శంకుస్థాపన చేసిన క్వాంటం వ్యాలీ టెక్ పార్క్ నవ్యాంధ్ర భవితను మార్చే ప్రాజెక్టు అని పారిశ్రామికవేత్త ఎన్నారై టిడిపి నాయకులు బోబ్బా గోవర్ధన్ తెలిపారు. ఆదివారం అవనిగడ్డ నియోజకవర్గం టిడిపి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో గోవర్ధన్ మాట్లాడారు. ఐబీఎం టిసిఎస్ సంస్థలు ఐఐటి మద్రాస్‌తో కలసి అమరావతిలో క్వాంటం వ్యాలీ టెక్ పార్కును అభివద్ధి చేయనున్నారని దీని కారణంగా అమరావతిలో ఉద్యోగ అవకాశాలు పెం పొందించడంతో పాటు ఈ ప్రాంత అభివద్ధికి వాంటం కంప్యూటింగ్ ఎంతగానో ఉపకరిస్తుంది అన్నారు. అత్యంత కట్టుదిట్టమైన సైబర్ సెక్యూరిటీ కలిగి ఉండే క్వాంటం కంప్యూటింగ్ రాబోయే రోజుల్లో టెక్ ప్రపం చాన్ని ఏలే సాంకేతికత అని భారత ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికత సమర్థతను దష్టిలో ఉంచుకొని ఇక్కడ ఏర్పాటు చేయాలన్న నారా లోకేష్ ప్రతిపాదనకు ఆమోదం తెలిపిందన్నారు. కేవలం ఈ ఒక్క ప్రాజెక్ట్ కారణంగానే రాబోయే నాలుగైదు సంవత్స రాల్లో అమరావతి హైదరాబాదును మించి అభివద్ధి సాధ్యమవుతుందన్నారు. యువతకు స్థానికంగా ఉపాధి అవకాశాలు ఈ ప్రాజెక్టు కల్పిస్తుందన్నారు. టిడిపి కోడూరు మండల పార్టీ అధ్యక్షులు బడే శ్రీనివాసరావు, మేడికొండ విజయ్ పాల్గొన్నారు.

దళిత మహిళను పరామర్శించిన కెవిపిఎస్ నాయకులు

ప్రజాశక్తి మచిలీపట్నం అర్బన్ : జిల్లా సర్వజన ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధిత దళిత మహిళను ఆదివారం కెవిపిఎస్ కష్ణా జిల్లా కార్యదర్శి చీకటి రాజేష్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ముర్రాపు పోలి నాయుడు, మండల సిఐటియు కార్యదర్శి చిరువోలు జయ రావు పరామర్శించారు. బాధితురాలు తనని కొడుకుని ఒంటరి వాళ్ళను చేసి దాడి చేయడమే గాక కులం పేరుతో దూషించినట్లు వాపోయింది. కష్ణాజిల్లా పెడన మండలం బల్లిపర్రు గ్రామానికి చెందిన జై తిరుమల చికిత్స నిమిత్తం జిల్లా సర్వేజనాస్పత్రిలో చేరడంతో ఈ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాదితురాలు నుండి సేకరించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. గురువారం వేసవికాలం కావడంతో ఆరుబయట మంచాలు వేసుకుని నిద్రపోవడానికి ఏర్పాట్లు చేసుకుంటున్న సమయంలో ఎక్కడినుండో విసిరినా కర్ర వచ్చి జల్దుల తిరుమల కుమారుడి కాలుకి తగిలింది. దీనితో విసిరిన కర్ర వచ్చి తగిలిన ఘటన పై ఆరా తీస్తుండగా, గాదె సురేంద్ర, గాదె నరేంద్ర, గాదె నాగ ముగ్గురు వచ్చి జల్దుల తిరుమల చాతిపై చెయ్యివేసి ఆమె ఒంటిపై ఉన్న వస్త్రాలు చించివేసి కర్ర విసిరింది మేమే ఇప్పుడు నీచేతనైన పని చేసుకుంటావో చేసుకో అని ముగ్గురు కలసి ఆమెను చితకబాదడంతో జల్దుల తిరుమల అపస్మారక స్థితికి చేరుకుంది. వెంటనే ఆమెను మచిలీపట్టణం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

జల్దుల తిరుమల భర్త ఆర్‌టిసి ఉద్యోగి కావడంతో ఆయన లేని సమయంలో ఈ ఘటన జరిగిందనీ , జరిగిన ఘటన ను మీడియాకు వివరించి తన కుటుంబానికి న్యాయం చేయాలని బాధితురాలు మొరపెట్టుకుంది.

రాజధానిలో పెరుగుతున్న ట్రాఫిక్ కష్టాలు

నియంత్రణకు చర్యలేవి..?

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని గ్రామాల్లో ట్రాఫిక్ కష్టాలు రోజురోజుకు పెరుగుతున్నాయి.రాజధాని నిర్మాణ పనులు మొదలు కావడంతో వాహనాల రాకపోకలు ఎక్కువయ్యాయి. దీంతో ప్రధాన సెంటర్లలో ట్రాఫిక్ కష్టాలు మొదలయ్యాయని స్థానికులు చెబుతున్నారు. వాహనాల రద్దీ వల్ల రోడ్డు దాటాలంటే కష్టంగా మారిందని వాపోతున్నారు. నిర్మాణ సామగ్రితో వచ్చే వాహనాలతో పాటు ఇసుక లారీలు,ట్రాక్టర్లు,స్కూళ్ళు,యూనివర్సిటీ ల బస్సులు పెద్ద సంఖ్యలో రాజధానికి వస్తుంటాయి. సచివాలయంకు గుంటూరు పరిసర గ్రామాల నుంచి ఉద్యోగులు,రియల్ ఎస్టేటర్లు కార్లు, ద్విచక్రవాహనాలపై రాకపోకలు సాగిస్తుంటారు. దీంతో రద్దీ ఎక్కువైంది. ఉదయం, సాయంత్రం రద్దీ మరింత ఎక్కువగా ఉంటోంది. రహదారులకు ఇరుపక్కలా ఇష్టారాజ్యంగా వాహనాలను నిలిపి ఉంచడం కూడా ట్రాఫిక్ ఇబ్బందులకు కారణమవు తోందని అంటున్నారు. పెదపరిమి, తుళ్లూరు, మందడం సెంటర్లలో రోడ్డు దాటడం గగనమై పోతోందని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. ప్రధానగా వఅద్దుల పరిస్థితి మరింత దయనీయంగా ఉందని చెబుతున్నారు. ఎవరో ఒకరు చెయ్యి పట్టుకొని రోడ్డు దాటించ వలసిందే. 2015 - 19 వరకు రాజధానిలో రోడ్డు ప్రమాదాలలో పదుల సంఖ్యలో మృత్యు వాత పడ్డారని రాజధాని వాసులు గుర్తుచేస్తున్నారు.

కనపడని ట్రాఫిక్ పోలీసులు : రాజధానిలో ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకుంటున్న దాఖలాలు కనపడడం లేదని రాజధాని వాసులు అంటున్నారు.రద్దీ ఎక్కువగా ఉండే చోట కనీసం ఒక్క పోలీసు కూడా కనిపించడం లేదని చెబుతున్నారు. వెంటనే ట్రాఫిక్ పోలీసులను నియమించాలని కోరుతున్నారు.

రోడ్డు ప్రమాదలపై అవగాహన ఏది..? : రాజధానిలో రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పిం చాల్సిన అవసరం ఉంది.రానున్న రోజుల్లో రాజధానిలో ట్రాఫిక్ మరింత పెరిగే అవకాశం ఉన్న దృష్ట్యా ట్రాఫిక్ నియమ నిబంధనలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించడం అవసరమన్న అభిప్రాయాన్ని రాజధాని గ్రామాల ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. నిర్మాణ సంస్థల ప్రతినిధులు, వ్యాపార దుకాణదారులు, వాహనదా రులతో సంబంధిత అధి కారులు అవగాహన కోసం సమావేశం నిర్వహించాలని కోరుతున్నారు.

అన్నదాన కార్యక్రమం

ప్రజాశక్తి - మంగళగిరి : పేద అనాధల మాతృ సేవా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం వద్ద అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు లింగనేని శ్రీరామ్మూర్తి,ఉపాధ్యక్షులు సాధరబోయిన నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి చెన్నుబోయిన వెంకట నరసయ్య, కార్యదర్శి పేరం పూర్ణచంద్ర రావు, కోశాధికారి యన్నం శివ నాగేశ్వరరావు, ముద్రబోయిన హనుమంతరావు, కోట్ల శ్రీను, యన్నం స్నేహ, గుర్రాల పండు తదితరులు పాల్గొన్నారు.

భగీరధ మహర్షికి ఘన నివాళి

బందరులో నివాళులర్పిస్తున్న కలెక్టర్

గుడివాడలో...

ఉయ్యూరులో...

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : భగీరధుని స్ఫూర్తితో జీవితంలో అనుకున్నది సాధించవచ్చని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొన్నారు. ఆదివారం కలెక్టరేట్లోని ప్రజా సమ స్యల పరిష్కార వేదిక సమావేశపు మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన భగీరథ మహర్షి జయంతి వేడుకల కార్యక్రమంలో భగీరథ మహర్షి చిత్రపటానికి జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా రెవెన్యూ అధికారి కే చంద్రశేఖరరావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తపస్సుతో గంగను దివి నుంచి భువికి దించిన భగీరథుడు మహా తపస్వీ అన్నారు. పట్టుదలకు మారుపేరుగా నిలిచారని, ఆయనను స్ఫూర్తిగా తీసుకొని చిత్తశుద్ధితో ప్రయత్నం చేస్తే జీవితంలో ఏదైనా సాధించవచ్చని అన్నారు.జిల్లా రెవెన్యూ అధికారి కే చంద్రశేఖరరావు మాట్లాడుతూ ప్రయత్నానికి మారుపేరు భగీరథ మహర్షి అని, భగీరథ ప్రయత్నం స్ఫూర్తితో అసాధ్యమైన దానిని సుసాధ్యం చేసుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి వీరాంజనేయ ప్రసాద్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారులు, సగర కుల సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.అలాగే భగీరథ మహర్షి జయంతిని పురస్కరించుకొని జిల్లా పోలీస్ క్యాంప్ కార్యాలయ ఆవరణలో ఆదివారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : భగీరథ మహర్షి జయంతి సందర్భంగా మండల కేంద్రమైన గుడ్లవల్లేరు పంచాయతీ కార్యాలయం వద్ద మహర్షి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. గ్రంధాల అధికారిని టి వాణి, పంచాయతీ, సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి - గుడివాడ : పురపాలక సంఘం ఆధ్వర్వరంలో ఆదివారం భగీరథ మహర్షి జయంతిని ఘనంగా నిర్వహించారు. తొలుత పురపాలక సంఘ కమిషనర్ ఎస్.మనోహర్, అసిస్టెంట్ కమిషనర్ పి.శ్రీనివాసరావు శ్రీ భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉయ్యూరు : భగీరథ జయంతిని ఆర్డీఓ కార్యాలయం వద్ద ఆదివారం ఘనంగా నిర్వహించారు. భగీ రథ చిత్రపటానికి తహసీల్దార్ సురేశ్ కుమార్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పిం చారు. భవానీశంకర్, ఇతర ఉద్యోగులు పాల్గొని నివాళులర్పించారు.

గుడ్లవల్లేరు మండలంలో...

ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్

మోదుమూడి ఎంపిపి పాఠశాల శతాబ్ది వేడుకలు

ప్రజాశక్తి-అవనిగడ్డ : మండల పరిధిలోని మోదుమూడి ఎంపీ యూపీ స్కూల్ శతాబ్ది వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం పాఠశాల వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. అనంతమాత్యుడు జన్మించిన ఈ గ్రామానికి ప్రాచీన చరిత్ర ఉందన్నారు. వందల చరిత్ర కలిగి ఒకప్పుడు వందలాదిమంది విద్యార్థులతో ఉన్న ఈ పాఠశాలలో మళ్లీ విద్యార్థుల సంఖ్య పెంచి పూర్వవైభవం తేవాల్సిన బాధ్యత గ్రామ పెద్దలపై పూర్వ విద్యార్థులపై ఉందన్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు నిర్మించిన శతాబ్ది స్థూపాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ బచ్చు బేబీ, ఎంపిటిసి కటికల వసంత్, ఎంఈఓ అన్నపరెడ్డి పిచ్చయ్య, బీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ్ ప్రసాద్, జనసేన గ్రామ పార్టీ అధ్యక్షులు బచ్చు వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

8న భావనాఋషి ఆలయ ఉత్సవం

ప్రజాశక్తి - గన్నవరం : గన్నవరం మండలం పురుషోత్తపట్నం గ్రామం పరిధిలోని వెంకట నరసింహపురం కాలనీ వద్ద నూతనంగా నిర్మించిన శ్రీ భద్రావతీ సమేత భావనఋషి స్వామి వార్ల దేవస్థానం విగ్రహ ప్రతిష్ఠా మహెూత్సవం ఈనెల 8వ తేదిన నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు రామకష్ణ, సామల ఆంజనేయులు, వెంగళ నాని తెలిపారు. ఆదివారం మహెూత్సవం బ్రోచర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పెద్దలు, దాతలు, ప్రజాప్ర తినిధులు, ప్రభుత్వం సహకారంతో ఆలయంతో పాటు కమ్యూనిటీ భవన సముదాయం నిర్మాణం కూడా చేపట్టామని చెప్పారు. ఇందులో వివాహాది శుభకార్యాలు చేసుకోవచ్చున్నారు. అందరి ఉపయోగార్థం దీనిని అందుబాటులోకి తీసుకు వచ్చినట్లు తెలిపారు. ఈ మహెూత్స వములో అనేక గ్రామాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. పలువురు సంఘ నాయకులు పెద్దలు, పాల్గొన్నారు.

వీరబ్రహ్మేంద్ర స్వామి వార్షిక కళ్యాణ మహోత్సవాలు

ప్రజాశక్తి - గుడివాడ : ప్రజలందరిపై శ్రీ వీరబ్ర హ్మేంద్ర స్వామి వారి కరుణా కటాక్షాలు ఉండాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆకాం క్షించారు. ఆదివారం స్థానిక శ్రీనివాస సెంటర్లో జరుగు తున్న శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి 54వ ఆరాధన మహెూత్సవాల్లో భాగంగా దేవరకొండ నాగన్న సత్రం ప్రాంగణంలో నిర్వహించిన స్వామివారి వార్షిక కళ్యాణ మహెూత్సవాల్లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆరాధన మహెూత్సవాల్లో భాగంగా ఎంతో వైభవంగా జరుగుతున్న స్వామివారి కల్యాణ వేడుకల్లో పాల్గొనడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గుడివాడ శ్రీనివాస సెంటర్లో ప్రతిఏటా ఉత్సవాలను ఎంతో ఘనంగా నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీ పెద్దలను అభినందించారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గోకవరపు సునీల్, ఉత్సవ కమిటీ పెద్దలు కోటా నూకరాజు, పులవర్తి ఆనంద్ పాల్గొన్నారు.

పరీక్ష రాసేందుకు వచ్చిన విద్యార్థులతో తల్లిదండ్రులు

నీట్ పరీక్షకు 948 మంది హాజరు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : జాతీయ స్థాయిలో మెడికల్ ప్రవేశ అర్హతకు నిర్వహించే నీట్ పరీక్ష ఇబ్రహీంపట్నంలో కూడా జరిగింది. ఇబ్రహీంపట్నంలోని నిమ్రా మెడికల్ కళాశాల, నిమ్రా ఇంజనీరింగ్ కళాశాలలో ఈ పరీక్ష నిర్వహించారు. రెండు కళాశాలలకు కలిపి 960 విద్యార్థులను కేటాయించగా, 12 విద్యార్థులు గైర్హాజరయ్యారు. ఇబ్రహీంపట్నంలోని రెండు కళాశాలలో జరిగిన నీట్ పరీక్షకు 948 మంది హాజరయ్యారు. ఇబ్రహీంపట్నంలో పరీక్షకు పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ట్రాఫిక్ ఇబ్బందులు కదలకుండా క్రమబద్ధీకరించారు.

కౌన్సెలింగ్ ఇస్తున్న పోలీసులు

రౌడీషీటర్లకు, సస్పెక్ట్‌లకు కౌన్సెలింగ్

ప్రజాశక్తి - విజయవాడ : ఆయా పోలీసు స్టేషన్‌ల పరిధిలోని రౌడీషీటర్‌లకు, లా అండ్ ఆర్డర్, క్రైమ్ సస్పెక్ట్‌లకు, చెడునడత కలిగిన వ్యక్తులకు వివిధ సమయాల్లో కౌన్సిలింగ్‌ను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎలాంటి నేరాలకు పాల్పడకుండా నేర ప్రవృత్తిని మాని మంచి నడవడికతో, సత్ప్రవర్తనతో మెలగాలని, ఎటువంటి అసాంఘిక కార్యక్రమాల్లో పాల్గొనవద్దని, ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల వినియోగం, అక్రమ రవాణా చేయకుండా సత్ ప్రవర్తన మార్గంలో నడవాలని, ప్రతి ఒక్కరు చెడు వ్యసనాలను దూరం చేసుకుని మంచి ప్రవర్తనతో మెలగాలని సూచించారు. ప్రతి ఒక్కరిపై పోలీస్ వారి నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఎవరైనా ఎక్కడైనా గొడవలు, ఇతర నేరాల్లో పాల్గొంటే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

బ్యాడ్మింటన్ సర్టిఫికెట్ కోర్సుకు ఎంపిక పట్ల హర్షం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : విపరీతమైన ఆర్థిక పరిస్థితుల నుండి వచ్చిన కొమరగిరి రమ్య అనే యువతి క్రీడా ప్రాధికార సంస్థ (ఏస్ఎఐ) పటియాలా నిర్వహించే ప్రతిష్టాత్మకమైన ఎన్ఎస్ఎన్ఐఎస్ బ్యాడ్మింటన్ సర్టిఫికేట్ కోర్సుకి ఎంపిక అయింది. పట్టణంలోని కెవికె ఇండోర్ స్టేడియంలో ఆమె నిత్యం కష్టపడి శిక్షణ పొందుతూ ఈ అవకాశం పొందింది. ఈ కోర్సులో ఎంపిక కావడం ద్వారా రమ్య ఎన్టీఆర్ జిల్లాలో ఈ కోర్సు ద్వారా ఎంపికైన తొలి మహిళా బ్యాడ్మింటన్ కోచ్‌గా మారనుంది. ఆర్థికంగా వెనుకబడ్డ పరిస్థితుల్లోంచి జాతీయ స్థాయికి ఎదిగిన ఆమె ప్రయాణం స్ఫూర్తిదాయకం. ఆమె శ్రమ, పట్టుదల, క్రీడాపట్ల ఉన్న మక్కువ ఈ విజయానికి కారణం. రమ్య భవిష్యత్తు క్రీడా జీవితం ఇంకా మరెన్నో విజయాలను అందుకోవాలని కొచ్ కె.గోపి కోరారు.

అకాల వర్షం... అపార నష్టం

విజయవాడలో 14.78 ఎంఎం వర్షం నమోదు
నేల వాలిన చెట్లు - పలుప్రాంతాలు జలమయం
- పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్, నగరపాలక సంస్థ అధికారులు

వర్షపు నీటి తొలగింపు పనులు పరిశీలిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ, అధికారులు

ప్రజాశక్తి - విజయవాడ : విజయవాడ నగరంలో అకాల వర్షం బీభత్సం సృష్టించింది. ఆదివారం ఉదయం 6 గంటల సమయంలో దట్టమైన మేఘావృతమై, చల్లని గాలులతో ఒక్కసారిగా వీధురు గాలులతో కూడిన భారీ వర్షం కురవడంతో నగరం మొత్తం జలమయమైంది. పలు ప్రాంతాల్లో రోడ్లకు అడ్డంగా చెట్లు విరిగిపడ్డాయి. దీంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కొన్ని ఏరియాల్లో మోకాళ్ల లోతులో వర్షపు నీరు నిలబడింది. నగరంలో 14.78 మిల్లీమీటర్ల నమోదు అయింది. సుమారు గంటకు పైగా కురిసిన భారీ వర్షానికి నగర ప్రజలకు తీవ్ర ఇబ్బంది పడాల్సి వచ్చింది. ప్రధానంగా పటమట, మొగల్రాజపురం, బెంజిసర్కిల్, నిర్మలాకాన్వెంట్ జంక్షన్, మదర్ థెరిస్సా సెంటర్, పాలీక్లీనిక్ రోడ్డు, హనుమాన్‌పేట, గవర్నర్‌పేట, సూర్యారావుపేట, సింగ్ నగర్, వన్‌టౌన్‌లోని చిట్టి నగర్, విద్యాధరపురం, విజయా పాల డైరీ ఏరియా, పిఎన్ బస్‌స్టేషన్, కృష్ణలంక, రాణిగారితోట, రామలింగేశ్వర్‌నగర్ తదితర ప్రాంతాలు పూర్తిగా జలమయం అయ్యాయి. భారీ వర్షాలకు ముందస్తు జాగ్రత్తగా ఇంద్రకీలాద్రిపై రాకపోకలు నిలిపివేశారు. హనుమాన్‌పేట, నిర్మాలా కాన్వెంట్‌జంక్షన్ తదితర ఏరియాల్లో భారీ చెట్లు నేలమట్టం అయ్యాయి. పిఎన్ బస్‌స్టేషన్ సమీప రైల్వే అండర్ బ్రిడ్జి, అలాగే కాళేశ్వరరావు మార్కెట్ సమీప రైల్వే అండర్ బ్రిడ్జి కింద మోకాళ్ల లోతులో నీరు నిలబడి, ఈ ప్రాంతాల్లో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. లోతట్టు ప్రాంతాల్లో, రోడ్లపై నిలబడిపోయిన మోటార్ల ద్వారా నీటిని తోడటానికి అధికారులకు తలకుమించిన భారంగా తయారయింది. జిల్లా కలెక్టర్ డాక్టర్ జి లక్ష్మీశ, నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్సు) డాక్టర్ చంద్రశేఖర్, నగర పాలక సంస్థ చీఫ్ ఇంజినీర్ ఆర్ శ్రీనాధరెడ్డి, ప్రజారోగ్య విభాగం ఇన్‌చార్జి ముఖ్యఅధికారి (సిఎంఒహెచ్) డాక్టర్ గోపాల్ నాయక్, ఇతర శాఖల అధికారులు నగరంలో పర్యటించి, రోడ్లకు అడ్డంగా విరిగిపడిన చెట్లను అప్పటికప్పుడు యంత్రాలతో కట్ చేయించి, వాటిని తొలగించే చర్యలు చేపట్టారు. నిలిచిపోయిన వర్షపునీటిని పంపింగ్ చేసి, ట్యాంకర్లతో నీటిని తొలగించే పని చేశారు.

మే నెల మొదటి వారం ఉష్ణోగ్రతల్లో మార్పు చోటు చేసుకొని తీవ్రమైన ఎండలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలకు వాతావరణం చల్లబడి కొంత ఉపశమనం కల్గించినప్పటికీ బీభత్సం సృష్టించిన భారీ వర్షాలకు నగర వాసులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వచ్చింది. ముఖ్యంగా రోజువారీగా సరుకులు విక్రయించుకునే వీధి వ్యాపారులు, ఆయా చేతి వృత్తులు, భవన నిర్మాణ కార్మికులకు భారీ వర్షం కారణంగా వారి పనులకు గండిపడినట్లయిందని పలువురు వ్యక్తం చేస్తున్నారు.

కంచికచర్ల : నందిగామ, కంచికచర్ల ప్రాంతాల్లో ఆదివారం ఉదయాన్నే అకాల వర్షం కురిసింది. ఉదయం 7 గంటలకే ఆకాశం మబ్బులు పట్టి చల్లని ఈదురుగాలులు వీచాయి. అంతలోనే ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. కల్లాల్లో ఆరబోసిన ధాన్యం, మిర్చి పంట అకాల వర్షానికి తడవకుండా రైతులు హడావుడిగా పట్టాలు కప్పారు. మండలంలోని వేములపల్లి, ఎస్.అమరవరం గ్రామాల పరిధిలో కల్లాల్లో ఆరబోసిన ధాన్యం నిల్వలను డిప్యూటీ తహశీల్దార్ వేమూరి మానస పరిశీలించారు. ధాన్యం తడవకుండా కుప్పలు చేసి పట్టాలు కప్పుకోవాలని, అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అకాల వర్షానికి మామిడి కాయ రాలింది.

మైలవరం : నిన్న మొన్నటి వరకు ఎండ వేడిమి, ఉక్కపోతతో అల్లాడిన ప్రజలు ఆదివారం పడిన అకాల వర్షానికి సేద తీరారు. ఆదివారం ఉదయం ఒక్కసారిగా ఆకాశం మేఘవృతమై చల్లని గాలులతో వర్షం పడింది. ఈ ఈ అకాల వర్షానికి చంద్రగూడెం, పుల్లూరు, తదితర ప్రాంతాల్లో ఆరబోసిన ధాన్యం రాశులు తడిచాయి. కోతకొచ్చిన మామిడికాయలు నేలరాలాయి. అకాల వర్షం రైతన్నకు తీవ్ర నష్టాన్ని తీసుకొచ్చింది. చంద్రగూడెం మల్లయ్య కుంట వద్ద ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట సందర్భంగా ఏర్పాటుచేసిన టెంట్లు నేలకొరిగాయి. యాత్రికులు అధిక సంఖ్యలో చేరుకోవడంతో రెండు గంటలకు పైగానే ట్రాఫిక్ జామ్ అయింది. చంద్రగూడెంలో తడిసిన ధాన్యాన్ని జనసేన నాయకులు పరిశీలించారు.

చంద్రగూడెంలో తడిసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

ధాన్యాన్ని పరిశీలిస్తున్న కంచికచర్ల తహశీల్దార్ మానస

ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం ప్రాంతాల్లో ఆదివారం ఉదయం చీకట్లు అలముకున్న మేఘాలు, ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురిసింది. ఉదయం 8 తరువాత ఆకాశం మబ్బులు పట్టి చల్లని ఈదురుగాలులు వీచాయి. అంతలోనే ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఉదయాన్నే కురిసిన అకాల వర్షానికి జన జీవనం అస్తవ్యస్తం అయ్యింది. లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. జూపూడి నుండి కోటికలపూడి గ్రామాల మధ్యలో ఆరబెట్టిన మొక్కజొన్న తడవకుండా రైతులు హడావుడిగా పట్టాలు కప్పారు. కొంత మేర మొక్కజొన్న తడిసింది. కూరగాయ తోటలు, అరటి తోటలు గాలికి అక్కడక్కడా కొద్దిగా దెబ్బ తిన్నట్లుగా రైతులు తెలిపారు.

ప్రమాదాలకు నిలయంగా లింగాల కాజ్‌వే

6 నుంచి లింగాల బ్రిడ్జి మరమ్మతు పనులు : ఆర్అండ్‌బి డిఇ పరశురాముడు

ప్రజాశక్తి - వత్సవాయి : చిల్లకల్లు - వైరా రహదారిపై లింగాల కాజ్‌వే వద్ద గుంటలు పడిపోయి ప్రమాదాలకు నిలియంగా మారింది. చిట్యాల వైపు నుంచి వస్తుండగా లింగాల బ్రిడ్జి వద్ద మూడు చోట్ల గుంటలు పడిపోయి వాహనదారులు పలు ఇబ్బందులకు గురవుతున్నారు. నిత్యం ఈ రహదారి గుండా రాకపోకలు తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాల సరిహద్దు రహదారి కావటంతో నిత్యం వాహన రద్దీ ఉంటుంది. దీంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. బోనకల్ వైపు నుంచి పాల్వంచ, కొత్తగూడెం, మణుగూరు, సత్తుపల్లి, వైజాగ్, ఏలూరు, వైరా, ఖమ్మం, తదితర గ్రామాల నుండి వాహనాలు నిత్యం వస్తూ పోతుంటాయి. జగ్గయ్యపేట వైపు నుంచి, జగ్గయ్యపేట, పెనుగంచిప్రోలు, కోదాడ, మిర్యాలగూడ, సూర్యాపేట తదితర ప్రాంతాల నుండి వాహనాలు తిరుగుతుంటాయి. జగ్గయ్యపేటలో సిమెంటు ఫ్యాక్టరీలు ఎక్కువగా ఉండటంతో సిమెంట్ లోడ్‌లతో వైజాగ్, కొత్తగూడెం తదితర ప్రాంతాలకు వెళ్తుంటాయి. కొత్తగూడెం, మణుగూరు, పాల్వంచ తదితర పట్టణాల నుండి బొగ్గులోడ్‌లతో జగ్గయ్యపేట సిమెంట్ ఫ్యాక్టరీలకు వస్తుంటాయి. వైజాగ్, కాకినాడ, ఇతర ప్రాంతాల నుండి ఎర్రమట్టి లోడులతో లింగాల కాజ్వే పై నుండి జగ్గయ్యపేటలో ఉన్న హేమాద్రి సిమెంట్ ఫ్యాక్టరీ, రాంకో, కాకతీయ, సిమెంట్ ఫ్యాక్టరీలకు ల్లోడుతో దిగుమతుల కోసం వెళ్తుంటాయి. అదేవిధంగా జగ్గయ్యపేట నుండి వైరాకు నిత్యం జగ్గయ్యపేట బస్సులు తిరుగుతున్నాయి. ఖమ్మం నుండి విజయవాడకు రోజుకు 12 ట్రిప్పులకు పైగా తిరుగుతున్నాయి. కానీ బ్రిడ్జి సమీపం వచ్చేసరికి శిథిలావస్థకు చేరడంతో నిత్యం వాహనాలు రద్దీ పెరగడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. గుంటలు పడిపోయి దగ్గరికి వచ్చేంతవరకు ఆ గుంటలు కనిపించకపోవడంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. స్కూల్ బస్సులు. ప్రైవేటు వాహనాలు యాతన అంతా అంతా కాదు. ఈ రహదారి గుండా ప్రయాణికులు, చిరు వ్యాపారులు, వ్యాపారులు, ఉద్యోగస్తులు, రైతులు, కార్మికులు, నిత్య రవాణా చేస్తుంటారు.

6 నుంచి లింగాల బ్రిడ్జి మరమ్మతులు

ఆర్అండ్‌బి, డిఇ తిరుమని పరశురాముడు మాట్లాడుతూ ఈ నెల ఆరో తేదీ నుండి లింగాల బ్రిడ్జిపై పూర్తిగా దెబ్బతిన్న చోట మరమ్మతులు చేపడుతున్నామని, సుమారు కోటి 90 లక్షల రూపాయలతో పనులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. వాహనాలను మాత్రం వత్సవాయి మీదుగా కొత్త వేమవరం, పాత వేమవరం, పెనుగంచిప్రోలు, మక్కపేట మీదుగా మళ్లిస్తున్నట్లు తెలిపారు. ఈ రహదారి రాకపోకలు లింగాల బ్రిడ్జి పూర్తయ్యేంత వరకు నెలరోజుల పాటు మళ్లిస్తున్నట్లు ఆయన తెలిపారు. వాహనదారులు సహకరించాలని కోరారు.

లింగాల బ్రిడ్జిపై గుంటలో నిలబడిపోయిన నీరు

గతుకుల మయంగా మారిన రోడ్డు

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.